شری سلطان صلاح الدین اویسی :—ایسی بات ہے تو ٹھیک ہے ۔ لیکن اسپیکر صاحب ۔ آپکے ذریعہ منسٹر صاحب کے علم میں لاونگا کہ اب ایک نیا نوٹس ملا ہے ۔ آپ مجھے کہتے ہیں کہ مذہبی رنگ نہ دیا جائے ۔ اب مجھے آپ بتایئے کے کونسا رنگ ہو اب رنگوں کی بات ایسی ہے کہ " یہ سب روپ میرے ہیں بہروپیا ہوں " والی بات تو نہیں کرسکتا ۔ بہر حال رنگ کا یہ عالم ہے کہ آپکی یونیورسٹی میں آپکے ہدایات کے بعد وہاں پر کہا جا رہا ہے کہ مسجد اگر ہے تو کس کے پاس اس تعلق سے کچھ ثبوت ہے تو لاکر دیا جائے ۔ ثبوت کون دینا چاہئے ۔ صرف طلباء دیں اور اسٹاف دے انکو دھمکی دی جارہی ہے ۔ جیسا کہ حیدرآبادی اصطلاح میں " اب دیکھ لیتا ہوں آ تو صیح سامنے " یہ معاملہ چلا آرہا ہے ۔ آپ کہہ رہے ہیں کہ ہدایات دیا ہوں ۔ آپ بیٹھے ہیں پنکھے کی سیاست کی بات تو نہیں ہے ، وہاں یونیورسٹی کے نوٹس بورڈ پر یہ لکھا گیا ہے ۔ آپ رجوع ہوئے ۔ اور اس یونیورسٹی میں ایک پروفیسر ہے ۔ اور وہ جن سنگھ اور آر یس یس سے تعلق رکھتا ہے ۔ اور یہ پروفیسر ہوا دے رہا ہے کہ یہ مسجد نہیں تھی ۔ وہاں پر مندر تھا ۔ اس قسم کے آپکے پاس رنگ دیا جا رہا ہے ۔ آپ وہاں کے رنگ نہیں دیکھتے یہاں کے رنگ میں عجیب نظر آرہے ہیں ۔

شری ۔ جے چوکا راؤ :—اسپیکر صاحب میں نے آپ سے درخواست کیا کہ ہم آپ اور اویسی صاحب ملکر جاکر دیکھینگے ۔ اگر ایسا ہو تو گورنمنٹ ایسی چیزوں کو برداشت نہیں کرسکتی ۔

شری سلطان صلاح الدین اویسی :—بہر حال آپکی ذات سے ایسی توقع ہے۔ اور آپ لوگ ہمیشہ ہمدردی کا اظہار کرتے ہیں ۔ مجھے صرف آپ سے ہی کوئی توقع ہے ۔

ڈپٹی اسپیکر :—آپ اور میں ، منسٹر صاحب ملکم فوراً انسپکشن کیلئے جائینگے ۔ اور مزید بحث کی کوئی ضرورت نہیں ۔

شری سلطان صلاح الدین اویسی :—اسپیکر صاحب آپ تیقن دیتے ہیں تو ٹھیک ہے ۔ انکا تیقن ایسا ہے ۱۹۷۶ میں ہوگا یا کب ہوگا ؟

ڈپٹی اسپیکر ۔ صاحب ۔ ایک منٹ ضائع کئے بغیر انسپکشن کرینگے ۔ اب دوسرے مسئلہ پر آیئے

شری سلطان صلاح الدین اویسی :— اب جنگلات کہ مسئلہ پر جائیزہ لیں تو ایسا معلوم ہوتا ہیکہ جنگلات کا چرچا ہر طرف چل رہا ہے ۔ لیکن جنگلات کے منسٹر صاحب کی صورت دیکھیں تو انکا سسکراہٹ اور شرافت کا چہرہ نظر آتا ہے تو زبان رک جاتی ہے ۔ اس وقت مجھے ایک شعر یاد آرہا ہے ۔

"چپ ہو تو کلیجہ جلتا ہے
بولوں تو تیری رسوائی ہے"

لیکن تیری نہیں ہے بلکہ محکمہ کی ہے ۔ لیکن بات شروع کردی جاتی ہے تو ذکر یارآہی جاتا ہے ۔ اس لئے میں آپ سے معافی چاہونگا ۔ جنگلات کے محکمہ میں جو چیزیں ہو رہی ہیں اسکے تعلق سے خصوصی توجہ دینے کی ضرورت ہے ایک شخص (۱۰۳) برس سے بیٹھا ہوا ہے ۔ یعنی جسکو حیدرآبادی زبان میں گنپہ گا بولتے ہیں ۔ اس شخص کو کوئی ہٹا نہیں سکتے ۔ اگر صدر جمہوریہ

کی طرف سے کوئی آرڈیننس ہوا کہ تا حیات اسکو وہاں ہی بیٹھایا جائے تو میں اس میں دخل نہیں دونگا ۔ جنگلات کے یونیفارم کے سلسلے میں لاکھوں روپئے دیئے جاتے ہیں ۔ لیکن کوئی یونیفارم نظر نہیں آتا ۔ اور دن بدن یونیفارم کے رنگ تبدیل ہوتے جاتے ہیں ۔ اور مختلف رنگ اختیار کرتے جارہے ہیں ۔ اس میں کوئی کہنا نہیں ہے ۔ دوسری بات یہ ہیکہ حیدر آباد ڈویژن کا کسطرح سے جنگلات کے اندر ستیناس کیا جا رہا ہے ۔ اس ڈویژن سے ابتدا میں ۲۰۰ آدمیوں کو جبری وظیفہ پر نکالا گیا ۔ جسمیں ۱۳۱ مسلمان ہیں ۔ اور مجھ سے کہا جا رہا ہے کہ رنگ دیا جارہا ہے ۔ اسطرح سے ہر مہینہ میں ۳ مرتبہ نکال دیا جارہا ہے ۔ اور تھوڑے دن کے بعد ۱۰ ملازمین کو نکال دیا گیا ۔ جسمیں ۱۱ مسلمان ہیں ۔ اسکے بعد اور مزید ۱۱ آدمیوں کو نکالا گیا ۔ جسمیں ۸ مسلمان ہیں ۔ حیدر آباد ڈویژن کے انتہائی ناقص آفیسر ماتھر صاحب ہیں انکو نکالا جائے ۔ یہ عجیب و غریب قسم کے حالات ہیں ۔ ابھی تک ایسا نہیں دیکھا گیا ۔ ان کے خلاف سی ۔ بی ۔ آئی کی انکوائری ہو رہی ہے اور دوسرے غریب لوگوں کو بد دیانت کہہ کر نکال دیا جارہا ہے ایک کہاوت ہے کہ ''چچا چور بھتیجے قاضی'' محکمہ جنگلات میں ایسی قسم کے کئی چیزیں ہو رہی ہیں منسٹر صاحب اس معاملہ میں توجہ دیں ۔ چونکہ اس آفیسر کی عمر بھی کافی ہوچکی ہے اور گورنمنٹ کی طرف سے لاکھوں روپیہ کا قرض مل چکا ہے ۔ اور ایک مکان کی تلاش ہے اور دوسروں کو تبادلہ کیا جا رہا ہے ۔ اور اس جگہ ایسے رشتہ داروں کو رکھا جارہا ہے ۔ جیسے کہ انکے دو بھانجے بھی حیدر آباد ڈویژن میں ہے جنکا نام انیل کمار اور ریکھا دیوی ہیں اور وہ لوگ صرف دستخط کرنے کیلئے تشریف لاتے ہیں لیکن انکو نکالا نہیں جاتا ۔ چونکہ انکے بھانجہ ، بھانجی ہیں ۔ ایسے تمام حرکتیں ہو رہی ہیں ۔ اسکی وجہ سے لوگوں میں زیادہ بے چینی ہو رہی ہے ۔ اس سلسلے میں منسٹر صاحب سے چاہونگا کہ وہ سخت ہوجائیں اور سختی سے کام کریں ۔ اس طریقہ سے لوگوں کو پریشان کیا جارہا ہے ۔ اب انکی زندگی

کا سوال پیدا ہوگیا ہے ۔ آپ اندازہ کیجئے ۔ ایک شخص اپنی ملازمت کے دوران ایک منصوبہ رکھتا ہے کہ ۲۰ برس کے بعد کچھ کام کرونگا ۔ ان لوگوں کو اچانک نکال دینے پر وہ لوگ خودکشی کرنے پر مجبور ہوجاتے ہیں ۔ آخر انکا انجام کیا ہو ۔ جو لوگ کھا پی رہے ہیں ۔ انکا ریکارڈ صاف ہے ۔ اور انکی کسی قسم کی شکایت نہیں ہے ۔ ایسے تمام چیزوں کو دیکھیں ۔ حیدر آباد ڈویژن کے اندر ہنگامہ مچا ہوا ہے ۔ حال ہی میں ناگر کرنول کے اندر ۴۶ ملازمین کو معطل کردیا گیا ہے ۔ آخر وجہ کیا ہے ۔ اس معاملہ میں منسٹر صاحب توجہ دیں ۔ جنگلات کے اندر لاکھوں روپیہ کمایا جا رہا ہے اور رشوت چل رہی ہے ۔ سوال یہ پیدا ہوتا ہے کہ ایک معمولی جوان ایک دو روپیہ کی رشوت لیتا ہے مگر لاکھوں روپیہ کہاں جارہے ہیں اور کس کے پاس جارہا ہے ۔ اس تعلق سے منسٹر صاحب خصوصی طور سے توجہ دیں ۔ میں جانتا ہوں آپ اخلاق اور مروت کے آدمی ہیں ۔ ایسا نہ ہو کہ اخلاق اور مروت میں دوسرے آدمی مارے جائیں ۔ اس تعلق سے ہاوس کمیٹی بنائی جائے تو ہم آپکا تعاون کرینگے ۔ جو بڑے آڑدھے ہیں ہم انکا زہر اتارنے کیلئے تیار ہیں ۔

حیدر آباد کے اندر ایک آدمی کو کنچہ دیا گیا تھا ۔ متعلقہ منسٹر صاحب (اینمل ہسبنڈری) اس طرف متوجہ ہوں ۔ اور کچھ دن کے بعد اس شخص کو کہہ دیا گیا ہے کہ آپکی ایک معینہ مدت ختم ہوچکی ہے ۔ آپ گھانس چھوڑ کر جاسکتے ہیں ۔ وہ شخص گورنمنٹ کی گھانس حوالہ کرکے چلا گیا ۔ اور کچھ دن بعد اس گھانس کو آگ لگ گئی اور گورنمنٹ کے گھانس کا ہزاروں روپیہ کا نقصان ہوا ہے ۔ اسکی تحقیقات کریں ۔ اور اس تحقیقات کے اندر کئی بڑے بڑے لوگوں کے نام آئینگے

یہ واقعہ کسطرح سے ہوا آپ خود اس بات سے بھی انکار نہیں کرینگے ۔ ہاں پر آگ بجھاتے وقت کہا گیا کہ اس حد تک آگ بجھائے اور بقیہ حصہ چھوڑ دیجئے ۔ اسکی تحقیقات کریں اور تمام ذمہ دار لوگوں کے تعلق سے چھان بین کریں ۔

کوآپریٹیو سوسائٹی کے تعلق سے ٹھیک ہے ۔ حیدرآباد کے حد تک ٹھیک چل رہے ہیں ۔ جہاں کہیں بھی سوسائٹیز خراب چل رہی ہیں انکو ٹھیک لیقہ پر چلانے کیلئے سدھارا جائے اور اچھے کام کی میں تعریف کرونگا ۔ میدرآباد کے حد تک ہمیں بہت سی سہولتیں دی گئی ہیں ۔ جو کچھ بھی کام ہو رہا ہے ٹھیک ہے ۔ میں اپنی تقریر ختم کرتے ہوئے ایک چیز منسٹر صاحب کے علم میں لاونگا ۔ ایک ٹرانسفر لیٹر میں یہ لکھا گیا کہ ہمارے پاس ایک بھی مسلم شخص کو مت بھیجئے ۔ یہ گورنمنٹ کا لیٹر آپکے حوالہ کر رہا ہوں ۔ اور آپ کہہ رہے ہیں کہ میں رنگ دے رہا ہوں ۔ اب آپ رنگ دے رہے ہیں یا میں ۔ رنگ کی حقیقت ایسی ہے کہ اس تعلق سے آپ دیکھیں اب جو رنگ چل رہا ہے میں اپنے اوپر نہیں لیتا ہوں ۔ آپ کے اوپر چھوڑ دیتا ہوں ۔

آپ نے مجھے جو وقت دیا اسکا شکریہ ۔

11-20 a.m.

డా. వి. చక్రధరరావు (నిజామాబాద్) :— అధ్యక్షా, ఈ రోజున సభ వారి ముందు ప్రవేశపెట్టిన ఆరు డిమాండ్లను బలపరుస్తూ కొన్ని సూచనలు తమ దృష్టికి తీసుకురాదలచినాను. వ్యవసాయ శాఖ చాలా ముఖ్యమైనది. రైతాంగానికి అక్కరకు వచ్చే శాఖ ఇది. దీనికి 95 కోట్లు కేటాయించారు. మొత్తం బడ్జెట్‌లో ఇది 8 శాతమైనప్పటికి ఇది చాలా తక్కువే అనుకుంటాను. ఇది రైతాంగానికి ఎక్కువగా ఉపయోగం కలిగించడం లేదని నేను భావిస్తున్నాను. తీవ్ర భళ్యాలు తీసుకుని కూర్చోడమే తప్ప రైతులకు సరైన పద్ధతిలో అక్కరకు రావడం లేదు. 1970-75 కాలంలో రసాయనిక ఎరువులు చాలా తక్కువగా ఉండేవి.

మొత్తం శాఖ ఇందులోనే మునిగిపోయింది. జాయింటు డైరెక్టరు మొదలుకుని 14 మంది ఇందులో ఉన్నారు. రైతాంగానికి సక్రమంగా పంపకం జరిగిందా అంటే లేదు. లెక్కలను బట్టి చూస్తే 1975 లో కోధన్ గొడవునులో 7 లక్షల రూపాయలు గల్లంతు ఐనది. మిగతా వాటికి అన్నింటికి విజిలెన్స్ విభాగాలు ఉన్నప్పుడు దీనికి మాత్రం విజిలెన్సు విభాగం ఎందుకు ఉండకూడదని అడుగుతున్నాను. రైతాంగం ప్రయోజనానికై ఎంతో డబ్బు కేటాయించారు. కాని వారికి అందడంలేదు. మంత్రి చొక్కారావుగారికి వ్యవసాయం విషయంలో చాలా అనుభవం ఉంది. ఆయన ఒక్కరు రైతుల గురించి బాధపడితే లాభం లేదు. నిజానికి ఇక్కడ 800 మంది సభ్యులు బాధపడుతున్నారు. రైతాంగానికి న్యాయం జరగడం లేదు. పంటలకు ధరలు లేవు. అత్యవసర పరిస్థితులలో రైతాంగానికి రక్షణ కల్పించవలసి ఉంది. ఇప్పుడు ఎరువుల సమస్య పోయింది. యూరియా సంచి రు. 110 లు చొప్పున కాని వడ్ల బస్తా మాత్రం రు. 85 లకు అమ్మాల్సొంటే రైతు ఏ విధంగా బ్రతుకుతాడు ? ఒక్కొక్క ఎకరంలో సుమారు వెయ్యి రూపాయలైనా ఖర్చు చేయనిదే పంట సరైన విధంగా రాదు. ఈ రోజు ధరల ప్రకారం ఒక్క వెయ్యి రూపాయలు ఎరువులకు ఖర్చు చేస్తే పంట మీద రెండు వేలు కూడా రావడం లేదు. రైతు కూలీలకు విముక్తి కలిగించామని నిరంతరం చెబుతున్నారు. వారిని ఎవరు బండిఖానాలో పెట్టారో తెలియదు. అదంతా బాగ్దాదీయనింగ్ సిస్టం. ఒక కూలీ మనిషి జీవితాగాడిగా ఉండడానికి సంవత్సరానికి రు. 600-1200 లు మధ్య ఇస్తే కాని ఎవరు రారు. జూన్ నెలలో పంట కాలంలో పనులు ప్రారంభమవుతాయి. సగం పైసలైనా ముందు ఇవ్వనిదే వారు రారు. రెండు మూడు మాసాలు పని చేసి ఎగగొట్టిపోయినా దిక్కు లేదు. ముందే వాడు డబ్బు తీసుకుంటాడు. చివరకు సరైన ధర రైతుకు రావడం లేదు. బందిఖానాలో పెడుతున్నారనేది ఈ కాలంలో నమ్మవలసిన విషయం కాదు. 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమం రైతును వారాన్ చేయడం మంచిది కాదు. నిజంగానే బందిఖానాలో ఉంచితే చాలా మంచి శిక్ష వేయండి. మోజుకు మేము అన్నీ చేస్తామని చెప్పి రైతును నష్ట పెట్టడం మంచిది కాదు. మంత్రిగారు, శాసన సభ్యులు, ఈ శాఖలో పని చేసే ఉద్యోగులు వీరందరూ సహకరిస్తే కాని రైతాంగం బాగుపడడానికి వీలు లేదని మనవిచేస్తున్నాను. సహకార శాఖ విషయంమిత్రులు హైదరాబాదులో బాగానే నడుస్తున్నది అన్నారు. విజయవాడ సూపరు బజారులో మూడున్నర లక్షల గల్లంతు. సూపరు బజారులో కండిషన్డ రు. 162 లుంటే మార్కెటులో రు. 160 లకే అమ్ముతున్నారు. ఇదేమిటి అంటే మా వద్ద కోవడానికి డబ్బు లేదు.

అందువల్ల ఉద్దరి తీసుకుంటున్నాం, వాళ్ళు పర్సంటేజి చూసుకుని ఇస్తున్నారు అంటున్నారు, సూపరు బజారులనేవి పట్టణాల కోసం ఉద్దేశించినవి. బైలాస్ ప్రకారం కూడా పట్టణాలలోనే పెట్టాలి. తాలూకాలలో కూడా తీసుకుపోయి పెడుతున్నారు. పట్టణాలలోనే సరిగా పనిచేయనప్పుడు తాలూకాలలో ఎందుకు ? నిజామాబాదులో నేను అబ్జెక్టు చేసాను. అక్కడనే సరిగా నడవనప్పుడు మరొక చోట ఎందుకు పెడుతున్నారని అడిగాను. పెట్టుబడి ఏమీ లేకుండా పోయింది. దాని వర్కింగ్ వేషణ ఎవరు చేస్తారు—మంత్రిగారా, శాసన సభ్యులా, రిజిస్ట్రారుగారా ? ఆహార ధాన్యాల వ్యాపారాన్ని చేసే వారిని బైలా ర్మెన్‌గా వేసిన సందర్భం ఉంది. రైతుల నుంచి లెవీ తీసుకున్నప్పుడు వారికి తొందరగా డబ్బు చెల్లించడం లేదు. ఎఫ్‌సిఐ వారు చాలా హరాస్మెంటు చేస్తున్నారు. అటువంటప్పుడు ఎందుకు తీసుకోడం ? మిల్లింగ్ చేయడానికి పర్మిషన్ లేదు. మిల్లింగ్ చేసి రెండు మూడు మాసాలుంచితే పాడైపోతుంది. కో ఆపరేటివ్ రైస్ మిల్లు ప్రారంభించినప్పుడు గొడవున్న అవసరం గురించి ప్రభుత్వం యోచించలేదు. అందుకు అవసరమైనస్టాఫ్ గురించి యోచించలేదు. ఆర్డినెన్సు ఇచ్చారు. అన్ని ఫండ్స్ సహకార బాంకులలో పెట్టాలని అన్నారు. వారికి ఉన్న పరిస్థితి, స్తోమతు ఏమిటి ? వారు ఆదుకునేట్లు ఉన్నారా ? ఆదుకునేటట్లు ఉన్నట్లయితే ఫరవాలేదు. బ్యాంకులు రైతాంగానికి సరైనసైమ్‌లో డబ్బు ఇవ్వడంలేదు. ఇప్పుడు మనీలెండర్స్ అడుగంటిపోయినారు. చాలా మంచిది. ఇది వరకు రైతాంగానికి పెట్టుబడి పెట్టే వ్యాపారులూ పెట్టడం లేదు. అటువంటి సమయంలో బ్యాంకులు కూడా అక్కరకు రాకుండాపోయాయి. బ్యాంకులు 10 మైళ్ళు లోపున్న వాళ్ళకే ఇస్తాయి. 10 మైళ్ళు అవతల ఉన్న వాడు ఏమి చేయాలి ? 10 మైళ్ళకు అవతల కోపరేటివ్ బ్యాంకులూ లేక రూరల్ బ్యాంకులూ లేక నేషనలైజడ్ బ్యాంకులూ ఏమీ లేకపోతే రైతుల పరిస్థితి ఏమి కావాలి ? కాబట్టి ప్రతి 10 మైళ్ళు కవరు చేసేటట్లుగా అన్ని బ్యాంకులు రైతాంగానికి అక్కరకు వచ్చేటట్లుకావాలి. ఈ నాడు సరి అయిన విధానంలో కార్పొరేషన్స్ లోను గాని వ్యవసాయం లోను గాని దొరకకపోతే రైతాంగం బాగు పడలేదు. ఫారెస్టు డిపార్టుమెంటులో వ్యవహారాలు అన్ని మామూళ్ళలో ఉంటాయి. ఇవిఅన్నీ పల్లెటూర్లలోనివాళ్ళకి తెలుస్తాయి. పశువులు అడవులలోకి వెడితే చాలు మేసినా మేయక పోయినా పట్టుకుంటారు. బీడీ లీవ్స్ సిస్టమ్ బాగా లేదు. ఓపెన్ ఆక్షన్ పెడితేనే ప్రభుత్వానికి సరి అయిన ధర వస్తుంది. కలప విషయంలో కూడా సరి అయిన విధానం లేదు. రైతాంగానికి, ఇళ్ళు కట్టుకునేవాళ్ళకి సరి అయిన విధానంలో కలప దొరికేలా చూడాలి. ఫారెస్టు డిపార్టుమెంటులో ఫారెస్టర్ గానూ, రేంజర్సుగానూ ఉండి ఎంతో మంది చాల పెద్ద బంగళాలు కట్టుకొని కార్లు కూడా మెన్‌టేయిన్ చేస్తున్నవాళ్ళున్నారు. అటువంటి వాళ్ళను వీడాల్ చేయకుండా ఏమీ అవినీతి లేకుండా న్యాయంగా పనిచేసినవాళ్ళను 15, 50 సంవత్సరాలు గడిచిందని విడాట్ చేశారు. ఇది మంత్రిగారు మరల

రివ్యూ కమిటీలో పరిశీలించి అందులో తగిన వాళ్ళను తిరిగి తీసుకోవాలి. పనిమల్ రూప్ బెండరీ డిపార్టుమెంటుకి 10 కోట్లు ఇచ్చారు. పశువుల హాస్పటల్స్ ఉన్నాయి గాని వాటిలో మందులులేవు. కోపరేటివ్ సంస్థ ద్వారాగాని, ప్రభుత్వం ద్వారా గాని పాపులు తెరిపించి మందులు సరి అయిన ధరలకు దొరికేటట్లు ఏర్పాట్లు చేయాలి. నిజామాబాదులో మిల్క్ బాటిల్ సిస్టమ్ కావాలని నేను ఎప్పటి నుంచో కోరుతున్నాను. డెయిరీ డిపార్టుమెంటే కొంత బ్యాంకుల నుంచి లోను తీసుకుని బీద పశువులకు వారిదగ్గర అగ్రిమెంటు వ్రాసుకొని, సూరిటీస్ తీసుకుని మిల్క్ కేటిల్ సప్లయి చేయాలని కోరుతున్నాను.

(శ్రీ పాగ పుల్లారెడ్డి :— అధ్యక్షా, ఈ డిమాండును నేను బలపరుస్తూ 4,5 సూచనలు చేస్తున్నాను. మొన్ననే కృష్ణమూర్తి నాయుడుగారు వారి డిమేండు పైన చర్చకు జవాబు చెబుతూ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయ్యేలోగా మన ఆంధ్రప్రదేశ్‌లో కోటి ఎకరాలకు మించిన భూములు పాగుబడి అవుతాయని చెప్పారు. అయితే దక్షిణ దేశంలో ఉండిన అన్ని రాష్ట్రాలికన్న ఎక్కువ ఇరిగేషన్ మన దగ్గర ఉంది. ఇది జయప్రదం కావాలంటే ఇరిగేషన్ పొటన్షియల్ కలిగిన తరువాత దీంట్లో ఉత్పత్తి ఎక్కువ కావాలి అంటే ఎగ్రికల్చర్ డిపార్టుమెంటు చాలా ఎపిషియంటుగా పని చేయవలసిన అవసరం ఉంది. ఆదివరకు చేస్తూనే ఉంది. కోట్ల రూపాయలు ఖర్చు పెడుతూనే ఉన్నారు. కొన్ని లోపాలు ఉన్నాయి అని చెప్పారు. లోపాలు నిశ్చయంగా ఉంటే అవి సరిదిద్దుకోగలిగితే సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలని నేను మనవి చేస్తున్నాను. ఇరిగేషన్‌లో రెండు భాగాలు. ఒకటి ఎష్యూర్ సోర్స్. రెండవది అన్ ఎష్యూర్ సోర్స్ లేక ప్రికేరియస్ సోర్స్. ఎష్యూర్ సోర్స్, పెద్ద పెద్ద ప్రాజెక్టుల క్రింద ఉన్నటువంటి సోర్సెస్‌లో ఇపుడు ఉండిన నీటితోనే ఎక్కువ పంటలు పండించే అవకాశం ఉంది. దానిని రిసెర్చి చేయాలి. మనం రిసెర్చి వల్ల పైఈల్డ్ వెరైటీ రావడం వల్ల 4 మాసాలకు పంట వచ్చే అవకాశం ఉంది. 4 మాసాలకు వంట పూర్తిగా వచ్చే అవకాశం ఉన్నపుడు ఎందుకు మూడు పంటలకు ఇవ్వకూడదు. నేను ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. కె. సి. కెనాల్ క్రింద సంకేళులనుంచి ఒక 20 మైళ్ళ దూరంలో సంవత్సరంలో 12 మాసాలూ నీరు ప్రవహిస్తూనే ఉంటుంది. అక్కడ కొంతమంది రైతులు వాళ్ళ ఇనిషియేటివ్ వల్లనే నక్సెస్‌పుల్‌గా మూడు పంటలు తీస్తున్నారు. అయితే అన్ని స్థలాలతోనూ ఈ విధంగా కంటిన్యువస్ వాటర్ సప్లయి ఉన్న స్థలాలలో ఎందుకు మూడు పంటలు తీయరాదు? దాని కొరకు రిసెర్చి చేసి అగ్రికల్చర్ డిపార్టుమెంటు శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. ఆర్.బి.యస్. ఏరియాలో ఆలంపూర్ తాలూకాలో పొటెన్షియల్ ఏరియా 10 వేలు ఎకరాలు ఉంది. కాని అక్కడ ఇంకా చెరుకు ఉత్పత్తి కావడం లేదు. అక్కడ ఒక సుగర్ ఫ్యాక్టరీ పెట్టే ప్రపోజల్ ఉంది. అది ఇంకా మెటీరియలైజ్ కాలేదు. వారు సరి అయిన టెక్నిక్ తెలియక రెండు పంటలు వేయక ఒక పంట వేసుకుని నష్ట పడుతున్నారు. అటువంటి స్థలాలలో కూడా రెండు పంటలు ఉంటే ఒక పంట మాత్రమే నీరు ఇవ్వడానికి ఇంటర్

వెల్ ఉంటుంది కనుక అక్కడ కూడా పెరెన్నియల్ మూడు పంటలు తీసే అవకాశం ఉంది. ఇది కూడా డిపార్టుమెంటు బాగా రిసెర్చి చేసి ఇది తుణ్ణంగా ప్రచారం చేయవలసిన అవసరం ఉంది. అదే విధంగా వెట్ క్రాప్స్ ఉన్న చోట్ల జూన్ నుంచి డిసెంబరు వరకు నీళ్ళు ఇస్తారు. ఈ వెట్ క్రాప్స్ ఉండే స్థలంలో కూడా మనం వాటర్ మేనేజిమెంటు సక్రమంగా చేస్తే ఈ స్థలంలో జూన్ నుంచి సెప్టెంబరు వరకు ఒక పంట, అక్టోబరు నుంచి ఫిబ్రవరి వరకు ఒక పంట ఈ విధంగా పంటలు తీసే అవకాశం ఉంది. అదే విధంగా ఐ.డి. ఉన్న చోట ఎషూర్ సోర్సెస్ క్రింద రైన్ ఫెడ్ పంట ఒకటి ఆ తరువాత ఇరిగేటెడ్ పంట ఒకటి మొత్తం రెండు పంటలు తీసే అవకాశం ఉంది. అన్ ఎష్యూర్ సోర్సెస్ క్రింద, ప్రికేరియస్ సోర్సెస్‌లో మూడు పంటలు తీసే అవకాశం ఉంది. అదే విధంగా సింగిల్ క్రాప్ టాంకు క్రింద రెండు డ్రైక్రాప్స్ తీసే అవకాశం ఉంది. ఒక పంట వచ్చు నీరు ఉండిన చానిలో రెండు ఐ. డి. క్రాప్స్ తీసే అవకాశం ఉంది. దీని విషయంలో అగ్రికల్చర్ డిపార్టుమెంటువారు రిసెర్చి చేస్తూనే ఉన్నారు. ఇంకా రిసెర్చి చేసి బాగా ప్రయత్నం చేసి ఉన్న నీరుతోనే కృష్ణమూర్తి నాయుడు గారు చెప్పినట్లు కృష్ణా గోదావరి జల్లాల సమస్యలు పరిష్కారం అయిన తరువాత ఎంత నీరు వస్తుందో అంత కన్న కుంచ నీరు రావడం సంభవించదు కనుక ఉన్న నీటితోనే బెనిఫిట్ తీసుకునే ఉద్దేశంతో ఇది బాగా రిసెర్చి చేసి ఒక పంట ఉన్ని చోట రెండు పంటలు, రెండు పంటలు ఉన్న చోట మూడు పంటలు చేసే రిసెర్చ్ డిపార్టుమెంటువారికి ఆ ప్రకారంగానే చెరువులు, గుంటలు ప్రాజెక్టులు రిలోకేట్ చేసి రిఎడ్జస్టుమెంటు ఆఫ్ క్రాప్ పేటర్న్ ఒకటి ఇంటర్ డ్యూస్ చేయాలని నేను కోరుతున్నాను.

డిమాన్‌స్ట్రేటివ్ ఫారమ్స్ పెట్టారు. మా ప్రాంతములో కొరివిపాడు బూలమల్లులలో రెండు ఫారమ్స్ పెట్టారు. పోయిన 10, 20 సం.లలో రెండింతలు ఖర్చు అయితే ఒకవంతు ఆదాయము తీసారు. అదే భూమిలో రైతులు పండిస్తే మంచి పంటను పండిస్తారు. ఎక్కువ ఇన్‌కమ్‌ని తీస్తారు. ఇటువంటి డిమాన్‌స్ట్రేటివ్ ఫారమ్స్‌లో లాభముకన్న నష్టమే ఎక్కువ వస్తున్నది. ప్రజలు చాల హేళన దృష్టితో చూసే పరిస్థితి ఏర్పడుతున్నది. ఇటువంటి ఫారమ్స్ పేటు మొత్తము మీద వున్నాయి. వాటిని గూర్చి రీథింకింగ్ చేయవలసిన అవసరం వుంది. పంచాయతీ రాజ్‌లో గ్రామ సేవకులు, సేవికలు వున్నట్లుగానే వ్యవసాయశాఖలో కూడ ఒక్కొక్క గ్రామానికి, 2, 3 గ్రామాలకు ఫీల్డు వర్కర్స్ వున్నారు. వీరు ఫీల్డు మీద తిరగడమే కాని వారికి ఏమీ నాలెడ్జి లేదు. ఒక గ్రామానికి పోయినపుడు ఆ గ్రామములో అనుభవమువున్న రైతుకంటె ఈ ఫీల్డు వర్కర్ కి ఎక్కువ విజ్ఞానము వుంటేనే ఏదైనా వీరి అవసరము వుంటుంది లేకపోతే వారిచెన చేసే ఖర్చు వేస్ట్ అవుతుంది. వారిని వేశాము కనుక తీసివేసే వరకి లేదు అంటే వారిని ట్రెయినింగ్ యివ్వండి, క్వాలిఫైడ్ అన్ ఎంప్లాయిడ్ గాయ్యండేట్స్ చాలమంది వున్నారు. ఇటువంటి వారిని తీసుకోండి. వ్యవసాయం విషయము బాగా తెలిసినవారు వున్నారు. నాలెడ్జి వున్న ఫీల్డు వర్కర్ అంటే

నాకు వారి పట్ల గౌరవము వుంటుంది. లేకపోతే వారిపట్ల గౌరవము వుండదని మనవి చేస్తున్నాను. డెయిరీ డెవలప్ మెంటు కార్పొరేషను ఆగ్రోబేస్డ్ ఇండస్ట్రీ బ్రహ్మాండమైన అభివృద్ధిని మన రాష్ట్రములో సాధిస్తున్నందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు చెబుతున్నాను. జంట నగరాలలో రోజూ 85 వేల లీటర్ల పాల అవసరం వుంది. ప్లష్ సీజనులో సప్లయి చేయగలుగుతున్నారు కాని మిగతా సైములో చేయకపోతున్నారు. దీనినుంచి చాల లాభము తీయడానికి అవకాశము వుంది. డెయిరీ డెవలప్ మెంటు కార్పొరేషను వారు ఎక్కువగా ప్రైవేటు ఇండివిడ్యువల్స్‌కే పాలను సప్లయి చేస్తున్నారు. డెయిరీ డెవలప్ మెంటు వారి పాలు లేని ఇల్లు కాని, హోటల్ కాని లేవీనాడు పూర్తిగా లాభపడినట్లు అర్థమవుతుంది. చాలమంది స్నేహితులు నాతో అన్నారు అన్నింటి ధరలు తగ్గినవి, పాల ధర ఎందుకు తక్కువ చేయరు అని. ఈ పాలమీద వస్తున్న ఇన్‌కం చాల తక్కువ అని మనవి చేస్తున్నాను రోజ్ మిల్క్, బటర్ మిల్క్, ఐస్‌క్రీమ్, ఘీ, కోవా మొదలైన బై ప్రొడక్ట్స్ విషయములో కొంత ఇన్వెస్ట్ మెంటుతో ఎక్కువ సంపాదించే అవకాశము వుంది. దానికి మార్కెటింగ్ ఫెసిలిటీస్‌ని ఏర్పాటు చేసుకోవాలి. అవి మన దగ్గర తయారవడానికి కోట్ల రూపాయల మెషినరీ సిద్ధముగా వుంది. దానిని ఉపయోగించుకొని ఈ బై ప్రొడక్ట్సని అనంత డైరీతో పోటికి నిలబడి అమ్మితే దానివల్ల డెయిరీ డెవలప్ మెంటుకు చాల లాభము వుంటుంది. ఆ విధంగా చేస్తే నో ప్రాఫిట్, నో లాస్ మీద వర్క్ చేస్తుంది. కనుక ఈ అగ్రోబేస్డ్ ఇండస్ట్రీనిసెల్స్ సఫిషియెంట్ చేయాలని కోరుతున్నాను. హర్యానా, పంజాబు రాష్ట్రాల కార్పొరేషన్స్ అవులు, గేదెలు కొనుక్కొనడానికి లోన్స్ యిస్తున్నారు. 12 పెర్సంట్ ఇంటరెస్ట్ తీసుకొంటారు. అదే ప్రకారం మన దగ్గర కూడ ఎకనామిక్స్ వర్క్‌ని ఔట్ చేసి తక్కువ వడ్డితో లోన్స్ యివ్వడానికి అవకాశము వుంటుందేమో ఆలోచించాలి.

2 సం.ల పూర్వము మా గద్వాలలో ఫిడ్ మిక్సింగ్ ప్లాంటు ఏర్పాటు చేయాలని డబ్బు యిస్తే ఇంతవరకు ఏర్పాటు చేయలేదు. 18 లక్షల విలువ గల ఈ ప్లాంటును వెంటనే లోకేట్ చేస్తామని మంత్రిగారిచ్చిన నోటులో వుంది. ఒక సం.రం లోగా పూర్తి అయ్యే అవకాశమును కలుగచేయాలని మనవి చేస్తున్నాను. కమాండ్ ఏరియా డెవలప్ మెంటు. నాగార్జునసాగర్, పోచంపాడు, తుంగభద్ర హైలెవెల్ కెనాలు తీసుకొన్నారు. తరువాత కర్నూలు - కడప కెనాలు తీసుకొన్నారు. తరువాత ఆర్. డి. యస్. ఈ రెండు కాలువలు పూతవి అయినవ్పటికి ఇంకా డెవలపింగ్ స్టేజిలో వున్నాయి. ఆర్. డి. యస్. క్రింద 80,000 ఎకరాలు కమాండ్ ఏరియాలో వుంటే నీరు ఇచ్చినవ్పటికి 50,000 ఎకరాలే సాగు అవుతున్నది. 20 సం.ల వరకు సాగు అయ్యే అవకాశము లేదు. లింక్ కెనాల్స్, ఫీల్డ్ కెనాల్స్ లేవు. అని కమాండ్ ఏరియా డెవలప్ మెంటులో చెప్పినందుకు త్వరగా అభివృద్ధి చెందుతాయని ఆశిస్తున్నాను. గద్వాల పంస్థానములో 14,000 ఎకరాల ఫారెస్ట్ వుంది. ఆ ఫారెస్ట్ అంతా డిస్‌రిజర్వ్ చేసి 5 సం. ల క్రితము రెవెన్యూకుతలిపారు. ఒక పొరపాటును డిపార్టుమెంటువారు చేశారో, లేక ప్రభుత్వం చేశారో తెలియదు కాని జిల్లా సమీపములో 1000 ఎకరాలు ఇసుక నేల రిజర్వ్ ఫారెస్ట్‌గా పెట్టుకొన్నారు.

بل گیرا کے پاس جو رزرو فارسٹ ہے اس سے ڈپارٹمنٹ کو کوئی فائدہ نہیں ہوا ہے۔ اس لئے اس فارسٹ کو پھر سونپ کر ڈی رزرو کیا جائے۔

సహకార శాఖ : సూపర్ బజార్లలో సభ్యులను చేసేటపుడు చాల జాగ్రత్తగా చేయాలి. మడక శ్రీనివాసులు అనే క్లాత్ మర్చెంట్ పైన స్మగ్లింగ్ కేసులో ప్రాసిక్యూషన్ జరుగుతోంది. అటువంటి వారిని తీసుకువచ్చి బోర్డు ఆఫ్ మేనేజిమెంటులో మెంబరుగా చేశారు. సభ్యులను సిఫార్స్ చేసేటపుడు డిపార్టుమెంటు జాగ్రత్తగా పరిశీలించి ప్రభుత్వానికి సిఫార్స్ చేస్తే బాగుంటుంది. చాలమంది చెప్పినట్లు తప్పో, రైటో, కోటానుకోట్ల రూపాయలు సహకార సంఘాల ద్వారా అప్పులు యిచ్చారు. అవి తిరిగి వసూలు అవడం పెద్ద సమస్యగా వుంది. అప్పులు వసూలు చేయడానికి డిపార్టుమెంటు అధికారులు భయపడవలసి వస్తున్నది. వెంగళరావు గారు ముఖ్యమంత్రి కాగానే రెవెన్యూ బకాయిలు కాని, అప్పులు కాని ఫలానా తేదీలోగా చెల్లించిన వారి పైన పేనల్ ఇంటరెస్ట్ వెయివ్ చేస్తున్నామని చెప్పారు. అదే విధంగా ఈ సం. రం మార్చి లోపల సహకార సంఘాల అప్పులు పే చేస్తే పీనల్ ఇంటరెస్ట్ రైట్ ఆఫ్ చేస్తామని ప్రభుత్వము నిర్ణయాన్ని తీసుకొన్నది. అసలు వడ్డీలో 1 పెర్సంటు రైట్ ఆఫ్ చేస్తామన్నారు. కోఆపరేటివ్ సంస్థలిచ్చిన అప్పులను వసూలు చేయాలి. ప్రిన్సిపల్ వస్తే చాలు. పీనల్ ఇంటరెస్ట్, అసలు ఇంట్రెస్ట్ కొంత మాఫీ చేస్తే అసలు వసూలు అవుతుంది. సహకార సంఘాలకు డబ్బు వసూలు అవుతుంది. లేకపోతే 10 సం. ల తరువాత బ్యాడ్ డెట్ క్రింద మొత్తమంతా రైట్ ఆఫ్ చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అటువంటి పరిస్థితి ఏర్పడకుండా చూడాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ జి. కోటయ్య :— అధ్యక్షా, ఈరోజు సభలో ప్రవేశపెట్టబడిన పద్దులన్నిటిని బలపరుస్తూ కొన్ని విషయాలు తెలియచేయదలచాను. ఈ సంవత్సరంలో ప్రత్యేకంగా ఫిషరీస్‌కు సంబంధించి కొన్ని విషయాలను మంత్రిగారి దృష్టికి తీసుకు రాదలచాను. మునుస్వామిగారి పోర్టి ఫోలియో క్రింద వున్న ఈ పద్దుకు ఒక కోటి 98 లక్షలు కేటాయించారు. అందులో నాన్ ప్లాన్ క్రింద కోటి 26 లక్షలు తీసేశారు. అంటే వున్నది సుమారు 70 లక్షలన్నమాట. సిక్స్ పాయింట్ ఫార్ములా క్రింద 12 లక్షలు కలిపారు, మన ఆర్థిక మంత్రిగారికి మునుస్వామి గారంటే చాలా అభిమానం, అది ఏటువంటి అభిమానమో మనవి చేస్తాను, మా ప్రాంతంలో తమలపాకుల తోటలు వుంటాయి, ఉపాధ్యక్షా, తమల పాకులు అంటే ఇక్కడ పాన్ అంటారు, ఒక తమలపాకుల తోట గల యజమాని దగ్గరకు అతని స్నేహితుడు రామయ్య అనే వ్యక్తి వెళ్ళి మా ఇంట్లో శుభ కార్యం వుంది, మంచి, లేత తమలపాకులు ఒక బుట్ట ఇవ్వు అని అడిగితే ఆ యజమాని తన నౌకర్లను పిలచి మా స్నేహితుడు రామయ్యకు మంచి తమల పాకులు కావాలి, మీరు నడుం వంచి ఆకులు కోయండి, మంచిని కోయండి

కష్టపడండి అని చెబుతాడు, తమలపాకు తీగకు సైన లేత ఆకు వుంటుంది, క్రింది భాగంలో ముదురు ఆకు వుంటుంది, ఆ నౌకర్లు తోటలోకి వెళ్ళి యజమాని నడుం వంచి పని చెయ్యమని చెప్పాడు, కనుక నడుం వంచే ఆకులు కోద్దాం అని ముదురు ఆకు అంతా కోస్తారు, అలా వుంది మునిస్వామిగారి పట్ల మన ఆర్థికమంత్రిగారికి వున్న అభిమానం, రెండు కోట్ల పద్దు చూపించి 70 లక్షలు మాత్రం చేతికి ఇస్తున్నారు, మనకు 600 మైళ్ళ సముద్ర తీరం వుంది, ఇచ్చాపురం నుండి మద్రాసుకు దగ్గరగా అరణియార్ వరకూ సముద్ర తీరం వుంది, అంతేకాక కృష్ణ, గోదావరి, తుంగభద్ర వంటి పెద్ద నదులు వున్నాయి, ఇంకా చెరువులు, కాలువలు అనేకం వున్నాయి, వీటన్నిటి మీదా ఆధారపడి మన రాష్ట్రంలో మొత్తం 30 లక్షల మంది పల్లెకారులు జీవిస్తున్నారు, ఈ కేటాయింపు బట్టి చూస్తే ఒక పల్లెకారుకు మూడు రూపాయలు కూడా ముట్టటం లేదు, రెండు రూపాయల చిల్లర ఒక్కొక్క పల్లెకారుకు పడుతున్నది, ఈ రెండు రూపాయలతో అతనికి చేసే సహాయం ఏమిటో అర్థం కావడం లేదు, చాలా మంది పల్లెకారులు సముద్రం మీద ఆధారపడి బ్రతుకుతున్నారు, వలలు తీసుకొని సముద్రంలోకి వెడతారు, వలల్లో చేపలు పడతాయో లేదో, ఒడ్డుకి సురక్షితంగా తిరిగి వస్తారో రారో తెలియని జీవితం వారిది, గ్యారెంటిలేని జీవితం వారిది, దీనిలో ఒక విషయం చెప్పారు, ఈ పల్లెలను మెయిన్ రోడ్స్‌కు కలపటానికి ఫీడర్ రోడ్స్‌కుగాను లక్ష రూపాయలు టోకెన్ ఎమౌంట్‌గా ఇచ్చారు, చేపలు పట్టి వారు పట్టణాలకు వుంతలలోనూ, ముళ్ళలోనూ, గుంటలనుండి నడిచి వారు చేపలను మోసుకొని నడిచి వస్తూ వుంటారు, 21 జిల్లాలకు లక్ష రూపాయలంటే ఎంత పని అవుతుందో, ఎన్ని ఫీడర్ రోడ్స్ వేయటానికి అవకాశం వుంటుందో ఆలోచించాలి, ఈ రోడ్లను జిల్లా పరిషత్తులకు అప్పగించి జిల్లా పరిషత్తులకు డబ్బు శాంక్షన్ చేయించాలని మనవి చేస్తున్నాను. చీరాల వద్ద చేపలు పట్టి చీరాలకు రావాలంటే చాలా దూరం వుంది, ఆక్కడి పల్లెవారు మార్కెటుకు సముద్ర తీరం నుండి రావటానికి దగ్గర మార్గం వుంది, అలా రోడ్డు ఒకటి వేయండి, అందుకు కొంత భూమి ఎక్వైర్ చేయాలి, ఆ భూమిని ఎక్వైర్ చేసి రోడ్డు వేయండి అని అడిగి సంవత్సరంన్నర అయింది, ఆ ప్రకారంగా వారు ధరఖాస్తు యే బుట్టలో పడిందో, దాని దిక్కు తెలియడం లేదు, వారు పట్టే చేపలు పచ్చివి, నిల్వ వుంచే పాడై పోతాయి, వాటిని త్వరగా మార్కెటుకు చేర్చవలసి వుంటుంది, అందుకు వారికి వెహికల్స్ సప్లయి చేయాలని, ఫీడర్స్ రోడ్స్ నిర్మించాలని మనవి చేస్తున్నాను. హౌసింగ్ సైట్స్ ఇచ్చే విషయంలో ఈ చేపలు పట్టేవారిని విస్మరిస్తున్నారు, వారికి ఇండ్లు కాని, ఇండ్ల స్థలాలు కాని లేవు, హౌసింగ్ కాలనీస్ నిర్మించాలి, అది అయ్యేవరకూ ఇండ్ల స్థలాలు ఇప్పించాలి, వారి జీవితాలకు గ్యారెంటి లేదు. చేపలు పట్టడానికి సముద్రంలోకి వెడితే ఎప్పుడు తిరిగివస్తారో తెలియదు. భార్యమెడలో కట్టిన తాళి గట్టిది అయితే తిరిగి వస్తారు, ఏ తుఫానులోనైనా చిక్కుకుని ఏ ప్రమాదానికైనా గురి కావచ్చు, అందువల్ల వారికి ఇన్స్యూరెన్స్ చాలా అవసరం, ఇన్స్యూరెన్స్ ప్రీమియమ్‌ను ప్రభుత్వం నుండి డైరక్ట్

చేయాలి, వారికి మంచినీటి సౌకర్యాలు కూడ లేవు, పంచాయితి ఏరియా లలో వున్న చెరువులను ఫిషర్ మెన్ కోపరేటివ్ సొసైటీలకు ఇవ్వాలని కోరుతున్నాను, నా మరొక ప్రధానమైన విషయం తమ దృష్టికి తీసుకురావాలనివుంది, ఇంతకు ముందు నాకు అవకాశం లభించలేదు కనుక ఆ విషయం ఈ సందర్భంలో చెప్పదలచుకున్నాను, చీరాలలో లైట్ హౌస్ లేదు, చేపలు పట్టటానికి వెళ్ళిన వారు ఏ గాలివానకో, తుఫానుకో గురియైనప్పుడు తమ తీరాన్ని గుర్తు పట్టటానికి చీరాలలో కనీసం ఒక దీప స్థంభాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను, దీనిపై నేను ఒక గేయం ప్రవాసాను, అధ్యక్షా, తమ అనుమతితో దానిని చదివి వినిపిస్తాను.

" చీరాల ఓడరేవు చిత్తములరింప చేయు
గత చరిత్ర యెంతో కలదు చానికిలలోన
సింగపూరు పెనాంగుకు బర్మాకు మలయాకు
చేతి నేత వస్త్రములను కొల్లలుగా పంపించెను.
ఇప్పటిదా ఆ ఓడరేవు ?— ఎప్పటిదో, ఏనాటిదో,
చెప్పరాని వాణిజ్యము జరిగినాదా రేవునందు.
పొట్ట చేతబట్టుకొని చేపవేటకొరకచ్చట
వేలకొలది పల్లీయులు బ్రతుకుచుండి రచట నేడు
వలలు చేత బట్టుకొని పడపలలో బయలు దేరి
నట్టనడి సముద్రాన జీవితాలు గడుపుచుండె
వానకాలం వచ్చినపుడు— నల్లమబ్బు లాకసమున
కొల్లలుగా చేరినపుడు చిటపటమని చినుకులు
సముద్రాన రాలినపుడు
రివ్వు రివ్వున గాలి దళదిళల వీచినప్పుడు
పడవలలో పల్లీయులు చారి లేక దిక్కు లేక
తీరమెట్లు చేరెదమని అల్లాడిపోవునపుడు
తీరము మీకెదియని తెలియచేయుటకైన
దీపస్థంభం లేదు ఓడరేవులో నేడు
మానవతా దృష్టితోడ ఓ మంత్రివర్య కరుణించి
దీపస్థంభం ఒకటి మంజూరు చేయించుము
ఓ మహనీయా వీకివె మా నమస్కృతులు
మీ పద్దును నే బలపరచెదను.

అధ్యక్షా, నమస్కారం. సెలవు.

(శ్రీ సి. వి. కె. రావు :— ఆధ్యక్షా యీ పద్దులు ప్రవేశపెట్టిన యిద్దరు మంత్రులూ బత్తిన సుబ్బారావు గారు, వెంకటరామిరెడ్డిగారూ కూడా యీ సభలో లేకపోవడము విచారకరముగా ఉంది. సరే శ్రీ బత్తిన సుబ్బారావు గారు మాత్రం హాస్పిటల్‌లో ఉన్న కారణంగా రాలేకపోయారు. వారు వెంటనే అతి త్వరలో కోరుకోవాలని కోరుతున్నాను. ఈ పద్దుల విషయంలో నిజంగా చూస్తే పాత పంథానే చూస్తున్నాము. ఈనాడు యీ దేశములో ప్రత్యేకంగా సామాన్య ప్రజల యొక్క జీవితాన్ని అభివృద్ధి చేయడానికి మాతన పంథాను అవలంబించాలని అనుకోవడములో తప్పులేదు. ఈ సమస్యపైన యీ పద్దులు ప్రవేశపెట్టిన సందర్భములో నేను ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇక్కడ వ్యవహారము అంతా కూడా మొత్తము మీద ఒక ఫార్మాలిటీగా సాగిపోతున్నది కాని యిది ఒక శాస్త్రీయమైన దృక్పథముతో లేదని నేను మనవి చేస్తున్నాను. ఏమయినా చర్చలలో కూడా తగినటువంటి టయిము దీనిమీద బాధ్యత వహించినటువంటి మంత్రులు కూడా యీ చర్చలతో ఎక్కువ బాధ్యత తీసుకోవడము లేదని వివరించవలసి ఉంటుంది. మొదట్లో యీ పశు సంవర్ధక శాఖ విషయం తీసుకుంటే కోట్లు దీనివిషయంలో ఖర్చు పెడుతున్నాము. అంతే కాకుండా కోళ్లు పందులు, మేకలు అన్ని రకాలు కూడా యిందులో వస్తున్నాయి. ఈ శాఖకు సంబంధించినంత వరకూ జాతీయ ఆదాయమునకు యీ శాఖ తక్కువ కంట్రిబ్యూషన్ యిస్తున్నది అని చెప్పవలసి వస్తున్నది. ఈ శాఖ ప్రత్యేకమయిన శాఖగా గమనించాలి.....

12.00

It has a very vast potential but at the same time, we are not able to tap all its potential resources- ఇందులో రెండవ విషయము ఏమిటంటే బ్రహ్మాండమైనటువంటి ప్రోటీను ఫుడ్ విషయ లో చంటిపిల్లలకు ఇది చాలా అవసరము. దీని ఫర్ కాపిట ఇన్‌కంను మనం ఎక్కువ చేయలేదు దీనిడిస్ట్రిబ్యూషన్ కూడా చాలా దెబ్బతిని పోయేట్లుగా ఉంది. ప్రత్యేకంగా చిన్న రైతులకు గ్రామాలలోని పేద ప్రజలకు ప్రత్యేకమయిన అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయవలసి ఉంటుంది. ఈ చిన్న రిపోర్టులో యీ విషయములో నాకు ఏమీ అవగాహన కాపడములేదు. ఆ రిపోర్టులు, స్టేటుమెంటులు తయారు చేసేటపుడు మంత్రులు వారం రోజులు కూర్చొని దీనిలోని ఉద్దేశాలు ఏమిటో తెలుసుకొని వ్యవహరిస్తే బాగుంటుంది. అందువల్ల యీ సమ అభివృద్ధి శాఖ అభివృద్ధి విషయములో చాలా పేట్రన్ మాదాలి. లెక్కలు చూపినట్లయితే లెక్కల విషయములో కోళ్ల సంఖ్య భారత దేశములో ప్రథమ స్థానము సంపాదించిందన్న విషయమును చెప్పుకుంటున్న సందర్భములో అది అసామాన్యాస్పదముగానే కనబడుతున్నది. ముఖ్యముగా కోళ్లు పెంపకం విషయములో పెద్ద పెద్ద వాళ్లు పెంచుతున్నారు, చిన్న చిన్న వాళ్లు పెంచుతున్నారు. ఏ విధముగా యీ చిన్న వాళ్లకు టీనోఫాచి వచ్చే అవకాశము ఉంటుంది. రాష్ట్రం మొత్తము మీద అయిదవ స్థానములో ఉన్నామంటే అది సరిపోదు. పత్యేక అవకాశాలు మాకు ఉన్నాయి. ప్రత్యేకంగా

చూడవలసినది పాల ఉత్పత్తి అధికము చేయవలసి ఉంటుంది. గొర్రెలు, మేకలు, పందులు మొదలయిన వాటి విషయములో ప్రొడక్షన్ ఎంతవరకు అభివృద్ధి చెందినదో తెలపాలి. చిన్న చిన్న గ్రామాలలో ఉన్న షెడ్యూల్డ్ కాస్ట్, షెడ్యూల్డ్ ట్రయిబ్ జాతులు అధికముగా వెసుకబడిన వారికి తక్షణము సహాయము చేకూర్చాలి. అది కూడా మంత్రిగారు యిచ్చిన స్టేటుమెంటులో లేదు. ఎందుకంటే ఆ స్టేటుమెంటు తొందరగా తయారు అయినటువంటిది. కాబట్టి డిపార్టుమెంటు పైన ప్రత్యేకమయిన బాధ్యత ఉంది. ఇది చాలా నగ్న సత్యము. ఈ పాల ఉత్పత్తిని, పశువుల ఉత్పత్తిని పాల ఉత్పత్తిని లార్జ్ స్కేల్‌లో అభివృద్ధి పరచవలసి ఉంటుంది. ప్రజలు సరిగా యింటులో పాల్గొనేటట్లు చేయాలి. ఎందుకంటే వారికి తగిన ఆర్థిక స్థోమత లేదు. పీవ్ విషయములో అభివృద్ధి కార్యక్రమాలు చేయవలసి ఉంటుంది. అవి అసలు లేనేలేవు. ఈ కార్యక్రమాలు అన్నీ కూడా చాలా నష్టదాయకముగా ఉన్నవి. పైనుంచి క్రింది అధికారుల వరకు టోటల్ ఫాల్స్ అధికారులు ఉన్నారు. ఎందుకంటే మన అభివృద్ధి విషయములో వారికి ఏమీ శ్రద్ధలేదు. ఎందుకంటే ప్రతిడిపార్టుమెంటులోను వారు గడించిన అనుభవముతో సమర్థతతో దీనిని అభివృద్ధి పరచి మంత్రులు యిచ్చిన వాగ్దానాలు వారు సరిగా ఇంప్లిమెంటు చేయాలి. అంతేగాని కొన్ని ప్రాంతాలలో అమలు పరచి మరికొన్ని ప్రాంతాలలో యీ అభివృద్ధి కార్యక్రమాలు అమలు పరచలేక పోవడము జరుగుతోంది. శాసనసభ్యుల విషయం వేరే చెప్పనక్కరలేదు. మంత్రిగారు వ్యవసాయం చేస్తారో లేదో నాకు తెలియదు మంత్రి పదవికి సమర్థులని నేను భావిస్తున్నాను. మా ముఖం పైన ఒక రిపోర్టు పడవేసి పై పైన తిరుగుతున్నారు. ఏమైనప్పటికి వ్యవసాయం అనేది ప్రజలకు జీవన ప్రమాణాన్ని అభివృద్ధి చేసే వ్యవస్థ భారత దేశములో యీనాడు నీటి పారుదలకు సంబంధించి. మనం చాలా ఎక్కువ స్థాయిలో వున్నాం మనకు డ్రాట్ ఏరియా కూడా ఎక్కువగానే వుంది. 80 పర్సంటు యిరిగేషను వుంది. ఆల్ ఇండియా స్టాండర్డుతో పోల్చి చూస్తే 21 పర్సంటు ఎక్కువ అని చెప్పాలి. కోస్టల్ ఏరియా తీసుకుంటే 89 పర్సంటు ఎక్కువగా వుంది యిందులో మేజరు రోల్, ఎగ్రో యిండస్ట్రీస్, అగ్రికల్చర్ యూనివర్శిటి తీసుకొని ప్రధాన బాధ్యత వహించవలసి వుంటుంది. ఎంతవరకు పాలసీ మేకర్సు వాటి ప్రాముఖ్యాన్ని గుర్తించారో అర్థం కావడం లేదు. మాటికి 70 మంది పేద రైతులు అట్టడుగున వుండిపోయారు. ల్యాండు రిఫార్మ్స్ అవి చెప్పినా పెద్ద భూస్వాములు చాటుమాటున వుండి రాణిస్తున్నారు. వ్యవసాయం వారికే గిట్టుబాటుగా వుంది గాని సామాన్య రైతాంగానికి కాదు. లక్ష్యం అవగాహన చేసుకున్నాం వ్యవసాయోత్పత్తి కావడానికి సామాన్య రైతుల యూనిట్ తీసుకుంటే, జరిగిందా లేదా అనేది చూడవలసి వుంటుంది. సామాన్య రైతులు వున్నటువంటి గ్రామములో యింతవరకు సెలక్ట్ ఏరియాను తీసుకొని అభివృద్ధి పరచామా చూడవలసి వుంటుంది. పేరాల క్రింద లెక్క వేస్తే పరిపోదు. ముఖ్యంగా ధాన్యం, జొన్నలు ప్రధాన పాత్ర వహిస్తాయి యితరులకు పంచిపెట్టడానికి పూనుకున్నప్పుడు చాలా సంవృద్ధిగా వున్నామని చెబుతాము, రాజకీయాలలో పేరు సంపాదించుకోడానికి చూస్తున్నాం, కాని

నిజంగా సాధారణ రైతు తనను తన బిడ్డలను పోషించుకునేంత పంటను యితరులకు సరఫరా చేసేంతటి పంటను పండిస్తున్నాడా అంటే లేనే లేదు. యిక కమర్షియల్ క్రాప్స్ కాటన్, టుబాకో, సుగర్ కేన్, మిర్చి, వీటి అభివృద్ధి గురించి ఏమి చేశారు? వాటి అంచనా వేసే లేదు. ఇక ఫండ్స్ విషయం, బ్యాంకింగ్ యినిస్టిట్యూషన్స్ నుండి-కోఆపరేటివ్ బ్యాంకింగ్ యినిస్టిట్యూషన్స్ నేషనలైజ్ బ్యాంకు యినిస్టిట్యూషన్స్ వున్నాయి. ఎక్కువ డబ్బు సేకరించే విధానానికి పూనుకోవాలి సక్రమమైనటువంటి దృక్పథము యీనాడు యీ డిపార్టుమెంటుకు లోపించిందని భావిస్తున్నాను. ఈ విషయాలు సక్రమంగా సాగాలంటే, ఏదో సంవత్సరానికి ఒకసారి బడ్జెటు రూపన తలనొప్పి వ్యవహారం, మొక్కుబడి వ్యవహారం, పడవేశాము చర్చ సాగుతుంది, సామాధానం యిస్తాను, బయట పడిపోతాను అనుకోకుండా పాలసీ స్టేటుమెంటు వ్యవహారం అన్నప్పుడు-పాలసీ స్టేటుమెంట్‌తో అన్ని తప్పులున్నాయని చెప్పడానికి సహనించను-బిట్వీన్ లైన్స్ చూచేప్పుడు, రోజువారీగా, నెలవారీగా ఎంతవరకు సాధించామని చూచుకోవలసి వుంటుంది. యిది చాలా లోపభూయిష్టంగా వుంది, ఇక రెండవ విషయం, ఫిషరీస్ గురించి చెప్పాలంటే ఎవరికైనా గోతిలో దింపాలంటే ఫిషరీస్ మంత్రిగా తీసుకోవాలి. మనకు వాస్ట్ పొటెన్సియల్ రియా వుంది, క్లోజ్‌గా స్టడీచేయవలసిన అవసరముంది. విచారకరమైనటువంటి విషయం, ఫిషర్‌మెన్ పరిస్థితి, చదువులేదు, గోచిలేదు, నిత్యదరిద్రముతో బాధ పడుతున్నారు, ఆ శాఖను మంత్రిగారు సక్రమంగా నిర్వహించాలంటే ఫండ్స్ ఎక్కువకావాలి. ఫండ్సు లేనేలేవు, అటువంటి వన్ సైడెడ్ దృక్పథం యీనాడు పాలకయంత్రాంగములో ఎందుకు వచ్చిందో తెలియటంలేదు, ఏమైనా ఫిషర్‌మెన్ కార్పొరేషను బాల్యావస్థలో వుంది, మంత్రిగారికి ప్రత్యేకమైన అధిపత్యం వుండేట్లు, దానిని పరిశీలించేటట్లు అవకాశం చూడవలసి వుంటుంది, పాలసీ స్టేటుమెంటులో మధ్య దళారీల పై తనం కాకుండా బీద మత్స్య పారిశ్రామికులను బాగుచేయడానికి పూనుకున్నామని వుంది, వారు సుమారు రెండు లక్షల మంది వున్నారు. నిత్య దరిద్రములో వున్నారు, సుమారు 400 పైగా ఫిషర్‌మెన్ గ్రామాలు వున్నవి వాటి అన్నింటిని అభివృద్ధిచేయవలసి వుంటుందని భావిస్తున్నాను కోఆపరేషన్ గురించి ఒక మాట చెప్పాలి, ఇది చాలా ప్రముఖమైన డిపార్టుమెంటు, సలహాదారుడుగా వుండేటటువంటి డిపార్టుమెంటు, ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ చూపవలసినటువంటిది, యిందులో నాన్ అఫిషియల్ లీడర్‌షిప్ సక్రమంగా అభివృద్ధికావాలి, అది లోపభూయిష్టంగా వుంది, యిది ప్రభుత్వపరంకానేకాదు, రాజకీయపరమైనటువంటిది, ఎందుకంటేసామాన్య మానవుడు మధ్య దళారీల చేతులతో పడకుండా తమంతటతాము అభివృద్ధి కావడానికి వుపయోగపడే వ్యవస్థ, యీ వ్యవస్థను సక్రమంగా వినియోగించాలంటే దీనిలో సరైనటువంటి నాయకత్వం వుండాలి, టాప్‌లో సమర్థవంతులు లేనప్పుడు బాటంలో ఎట్లా వస్తుంది అనవచ్చు, బేసి సరిగాలేకపోతే టాప్ దెబ్బ తింటుంది. వేదవర్గాన్ని సమీకరించి వారి సమస్యలను పరిష్కరించటానికి కొద్ది

ఆదాయం, ఎక్కువ ఆదాయం, పీటిని సమీకరించి సక్రమంగా వినియోగించే విధానములో, కోఆపరేటివ్ డిపార్టుమెంటు విధానాన్ని వుపయోగించాలి, యిందులో వున్నటువంటి నాన్-అఫిషియల్ నాయకత్వం లోపభూయిష్టంగా వుంది. దీనిని అభివృద్ధి చేయడానికి తగినటువంటి శ్రద్ధ తీసుకోవాలి, అని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. అనంతరెడ్డి (ఇబ్రాహింపట్టణం):— అధ్యక్షా, ప్రభుత్వం వారు ప్రవేశ పెట్టిన 1976 కోట్ల డిమాండ్సును అని. ంటిని బలపరుస్తున్నాను ఇందులో 9వ కోట్లు అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు పెట్టారు, యిది యీ రాష్ట్రి అవసరాలనుబట్టి చూస్తే చాలా తక్కువ అని మనవిచేస్తున్నాను, అయినా మనకు వున్న వనరులను బట్టి ఆ విధంగా చేశారని అనుకోక తప్పదు. మన రాష్ట్రంలో అన్ని ప్రదేశాలు ఒకతీరుగాలేవు, జాగ్రఫికల్ కండిషన్సుగాని, నీటిపారుదల సౌకర్యాలుగాని, వర్ష పాతంగాని ఒకే విధంగాలేవు క్లయిమేట్ కండిషన్సు ఒక విధంగా లేవు, కాబట్టి ఏపరిస్థితులలో ఎటువంటి స్కీమ్స్ తీసుకుంటే రైతులకు అభివృద్ధి అవుతుంది,తద్వారా రాష్ట్రానికి లాభం కలుగుతుందనే ఆలోచించి అటు వంటి స్కీమ్సును తీసుకోవాలి. అన్ని ప్రాంతాలలో ఒకేతీరు స్కీమ్సు తీసుకోవడం అంటే దూరదృష్టి వున్నట్లు కన్పించడంలేదు. మన రాష్ట్రములో యింటెన్సివ్ అగ్రికల్చరల్ ఏరియా ప్రోగ్రాం అని షుగర్ కేన్, టుబాకోలాంటి వాటికి స్పెషలైజ్ స్కీమ్సు స్పెషల్ ప్రాంతాలలో, తీసుకుంటున్నారు. యివి చాలా శాస్త్రీయమైన దృష్టితో తీసుకోబడినవి బాగా పని చేస్తున్నవని తెలుస్తున్నది అయితే కొన్నిప్రాంతాలలో, నీరు సంమృద్ధిగా లభించదో, ఆ పొలాలలో ఫ్యాక్ కల్టివేషను కొరకు ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం మంచిది గాదు, అది అశాస్త్రీయంగా వుంటుంది కొన్ని ఆఫ్‌ల్యాండ్ ఏరియాస్‌వున్నవి, వర్ష పాతంలేదు, బాగా నీరు లేదు వరిచేను పెంచుకుంటూ యింటెన్సివ్ ప్రొడక్షన్ స్కీము తీసుకుంటే అది లాభసాటిగా వుండదు, అక్కడ తీసుకునే స్కీమ్సు వేరే వుంటవి, ఉదాహరణకు, కర్నూలు చిత్తూరు, హైదరాబాద్, నల్లగొండ, మెదక్‌లాంటి జిల్లాలలో ఆఫ్‌లాండు ఏరియాస్, డ్రై ఏరియాస్ వున్నవి. పెద్ద పెద్ద పట్టణాలు పరిసరాలలో వున్నవి. అక్కడ హార్టికల్చరల్ డెవలప్ చేయడం మంచిది, దానివల్ల రైతుకు లాభం వుండి రాష్ట్రము మొక్క ముఖ్యమైన అవసరాలు తీరుతాయని మనవి చేస్తున్నాను మన రాష్ట్రములో హార్టికల్చర్ డెవలప్‌మెంటు కొరకు కేటాయించింది చాలా తక్కువ వ్యవసాయబడ్జెటులో కి వర్సంటు వుంది, యిది చాలా శోచనీయమైన టువంటి విషయం,ముఖ్యమైనశాఖ,డిప్యూటి డైరక్టరును వేశారు పరిపోయి పటువంటి సిబ్బందిలేదు, ప్రతి డిస్ట్రిక్టులో అగ్రికల్చరల్ అసిస్టెంటు ద్వారా దీని కార్యక్రమాలు జరుపుకుంటున్నారు అయితే ఈ సిబ్బంది ఎలోకేషనులో చాలా హాస్యాస్పదంగా ఉందని మనవిచేస్తున్నాను. ప్రతి డిస్ట్రిక్టుకు సరిపోయే స్కీము తీసుకొని ఒక డిప్యూటి డైరక్టరును వేసి మేనేజరే లేక స్టేట్ లెవెల్‌లో సీనియర్ జాయింటు డైరక్టరును వేసి అయినా సరే ఈ కార్యక్రమాన్ని నడిపితే చాలా లాభసాటిగా ఉంటుందని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో కాటన్ చాలా అభివృద్ధి చెందినది. 1971-72

సంవత్సరంలో 3 1/2 లక్షల హెక్టార్లు ఉంటే 1974-75లో దాదాపు 4 1/2 లక్షల హెక్టార్లకు పెంచుకోగలిగాము. హెక్టారుకు 250% వరకు ఈల్డు సాధించాము. ఇది చిన్న విషయం కాదు. సెంట్రల్ గవర్నమెంటువారు ఇన్‌సెంటివ్ స్కీమ్స్ ఎన్నో ఉన్నాయి. సబ్సిడైజ్డు స్కీమ్సు ఉన్నాయి. కొన్ని పరిమిత మైన ప్రాంతాలకు ఈ స్కీమ్సు పోతున్నాయి మిగతాచోట్ల ఈ అవకాశాలు ఉన్నా ఆ ప్రాంతాలను వెల్లెత్తు చేస్తున్నారని నేను భావిస్తున్నాను. వచ్చే సంవత్సరం ఆ ప్రాంతాలకు ఈ సెంట్రల్ గవర్నమెంటు ఇన్‌సెంటివ్ స్కీమ్సును విస్తరింపజేయాలని మనవిచేస్తున్నాను ఉదాహరణకు కర్నూలు డిస్ట్రిక్టుకు ఆనుకొని ఉన్న మహబూబ్‌నగర్ డిస్ట్రిక్టు పరియాలో కాని, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, నల్గొండ ప్రాంతాలలో కాని - ఎక్కడైనా ఈ ఇన్‌సెంటివ్స్ ఇచ్చి కాటన్ పంటను ఎక్కువ చేయడానికి వీలుంది అవి కొన్ని చోట్లకే పోకుండా ఎక్కడైతే కాటన్ ఎక్కువ పండించడానికి వీలు ఉందో అక్కడికి ఈ ఇన్‌సెంటివ్ స్కీమ్సు వచ్చేట్లు చూడాలని కోరుతున్నాము. మార్కెటింగు శాఖను గురించి ఒక మంచి పని జరిగింది. అడ్వయిజరీ బోర్డు ఒకటి వేశారు. అందులో తొమ్మండుగురు శాసన సభ్యులను, ముగ్గురు ఛార్మర్సును వేసారు. మొత్తం 16 మంది సభ్యులలో 12 మంది నాన్ అఫిషియల్సును వేశారు అది చాలా మంచి విషయం. ఉన్న మార్కెట్ యార్డులో ఏమి పని జరుగుతుందో చూడాలి. అక్కడ రైతులను పీడించుకొని తినేవారున్నారు. అక్కడున్నటువంటి డీలర్సు సగానికి సగం తిని వేస్తున్నారు. రైతులకు లాభసాటిగా లేదు మార్కెటింగు డిపార్టుమెంటుకు సరిపోయే సిబ్బంది లేక పోవచ్చు. ఏమైనా వారు ప్రతి మార్కెటింగు యార్డులో వెడ్డింగు అయ్యే సమయంలో సి. ఐ డి రూపంలో పోయి అక్కడ ఏమి జరుగుతున్నదో రహస్యంగా పరిశీలిస్తే ప్రభుత్వానికి తెలుస్తుంది. అక్కడి హృదయ విదారకమైన విషయం ప్రభుత్వానికి అర్థం అవుతుంది. రైతులు పండించి అక్కడకు తీసుకొనిపోవడమే కాని వారు పండించిన పంటకు ఎంత రేటు వస్తుందో, వారి గతి ఏమౌతుందో కూడా తెలియని పరిస్థితి ఉంటుంది. మోండేదారు దయా దాక్షిణ్యాలమీద ఆధారపడవలసి వస్తున్నది. దీనిని ఎంత తొందరగా సవరిస్తే అంత మంచిదని మనవిచేస్తున్నాను.

ఫారెస్టు డిపార్టుమెంటు గురించి చాలామంది సభ్యులు చెప్పారు. అడవులు నిర్దాక్షిణ్యంగా నాశనం చేయబడుతున్నాయి. దీనికి గవర్నమెంటు సిబ్బందే భాధ్యులు అని చెప్పడానికి వీలులేదు అన్ని లెవెల్సులో కూడా ఇది నడుస్తున్నది. కొన్నికొన్ని చోట్ల నాన్ అఫిషియల్ శక్తులు కూడా ఈ నాశనానికి చేదోడువాదోడుగా ఉంటున్నాయి. హైదరాబాద్ డిస్ట్రిక్టుకు సంబంధించి నేను ఒక సంవత్సరంనుంచి చాలా దగ్గరగా చూస్తున్నాను. అక్కడ దొంగతనంగా కట్టెలు కొట్టుకొని అమ్ముకునే వారిమీద గట్టిగా చర్యలు తీసుకొంటున్నారు. దొంగచాటుగా తీసుకువి వెళ్ళే బండ్ల సంఖ్య తక్కువ అవుతున్నది. లారీలు కూడా తక్కువ అయినాయి. ఇప్పుడు కొంత కిందిలెవెల్‌లో ఫీడింగు జరిగింది. ఎక్కడైతే తప్పు జరిగిందో అక్కడ శిక్ష ఇవ్వక తప్పదు. ఇంకొకవైపు తప్పులు చేసేవారిని ఫీడింగు చేయవద్దని వేరువేరు కలర్సు ఇవ్వడం మంచిది కాదని మనవి

చేస్తున్నాను. ఎవరు తప్పు చేసినా తప్పే. మతం కులం ప్రశక్తులు రాకుండా ప్రభుత్వం చూడాలి ఎంత పెద్ద హోదాలో ఉన్నా, ఎవరైనా తప్పుచేస్తే శిక్ష ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఈ అన్‌కల్టివబుల్ వేస్టు లాండ్సు రెవిన్యూ శాఖ క్రింద ఉన్నాయి. ఈ అన్‌కల్టివబుల్ వేస్టు లాండ్సును ఫారెస్టు డిపార్టుమెంటుకు అతిత్వరగా బదిలీ చేయించి అక్కడ కూడా ఫారెస్టు స్కీము చేసుకుంటే మంచిదని మనవిచేస్తున్నాను.

ఇప్పుడు అగ్రికల్చర్ యూనివర్శిటీ చాలా గణనీయమైన పనిచేస్తున్నది. హైదరాబాద్ జిల్లాలోను, మరొక 4, 5 జిల్లాలలో కొన్ని బ్లాక్సులో అగ్రికల్చర్ యూనివర్శిటీ తరపున ఎక్‌స్టెన్షన్ ఆఫీసర్సును వేసారు. వారు బాగా పని చేస్తున్నారు. మన డిపార్టుమెంటు ఎక్‌స్టెన్షన్ ఆఫీసర్సును వేశారు. వారుబాగా పని చేస్తున్నారు మన డిపార్టుమెంటు ఎక్‌స్టెషన్ ఆఫీసర్సు ఉన్నారు వారిని చిన్న చూపు చూడడం కాదు, వారి మీద మోయలేని భారం వేస్తున్నాము. ఎక్‌స్టెన్షన్ వింగును పూర్తిగా ఎక్‌స్టెన్షన్ పని వరకే పరిమితం చేయాలని నిర్ణయం తీసుకున్నాము ఇన్‌పుట్స్ సప్లయి కోసం, వేరే సర్వీసెస్ కోసం వారిని డైవర్టు చేయకూడదని నిర్ణయం తీసుకొనడం చాలా మంచిది. అయితే అగ్రికల్చర్ ఎక్‌స్టెన్షన్‌కు బ్లాకు లెవెల్‌లో ఎక్‌స్టెన్షన్ ఆఫీసర్సు చాలా చక్కగా పనిచేస్తున్నారు. కాబట్టి అన్ని బ్లాక్సులోను అగ్రికల్చర్ యూనివర్శిటి నుంచి ఒక్కొక్క ఎక్‌స్టెన్షన్ ఆఫీసరును పెడితే బాగుంటుందేమో ఆలోచించాలని కోరుతున్నాను. ఎక్కడైతే నీటి వసతి తక్కువ ఉందో, ఎక్కడైతే బావుల ద్వారా వ్యవసాయం చేయబడుతుందో అక్కడవేరే పంటలు వరి మొదలైనవి వేయడానికి సదుపాయం లేనిచోట్ల ఈ పండ్ల తోటలకు, వెజిటబుల్ తోటలకు ప్రాముఖ్యత ఇచ్చి చేయకపోతే అక్కడి ప్రజలకు మోక్షం ఉండదని మనవి చేస్తున్నాను. వారికి పళ్ళతోటలకు, కూరగాయలతోటలకు శాస్త్రీయమైన సౌకర్యాలు ఇచ్చి అభివృద్ధిపరచాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Sri N. Venkatratnam :— Sir, the Hon. Minister is not present. In duty bound I have to point out certain points in this Demand. అగ్రికల్చర్ యూనివర్శిటి మన రాష్ట్రంలో చాలా బాగా పనిచేస్తున్నది. కాని ఆ అగ్రికల్చర్ యూనివర్సిటికి మన ప్రభుత్వం తగినంత డబ్బు ఇవ్వడంలేదు. ఆ అగ్రికల్చర్ యూనివర్సిటీకి డబ్బు ఇస్తే చాలా బాగా పని చేయడానికి ఆస్కారం ఉంటుంది. అదృష్టవశాత్తు దానికి వైస్ చాన్సలర్‌గా శ్రీ కృష్ణారావుగారు ఉన్నారు. వారు చాలా ఎఫిషియంటు, హానెస్టు. It is only fortunate for our State to have him as Vice-Chancellor, కాని ఏమి లాభం ? వారికిచ్చే డబ్బు ఏమిలేదు. అగ్రికల్చర్ యూనివర్శిటీ కొత్త యూనివర్శిటీ కనుక సర్వీసు కండిషన్సు బాగా ఉంటాయని స్టాఫ్ అంతా పోతే అక్కడ వారికి జీతాలు సరిగాలేవు. వారి పేరెంటు డిపార్టుమెంటులో ఉంచేవే మంచిదని వారు అనుకొంటున్నారు.

అటువంటి వాళ్ళు మా జీతాలు సంగతి ఏమిటంటే గవర్నమెంటు నుంచి మాకు డబ్బు రావడంలేదు మీకు జీతాలు పెంచే ఆస్కారం యెక్కడుంది. అంటున్నారు ? ఆరకంగా గవర్నమెంటు యీ ఫంక్షన్సును స్కటిక్ చేస్తోంది. మనకు లాభసాటిగా వాడుకోవలసిన అగ్రికల్చర్ ఇన్సిట్యూషన్‌ను దీనిని స్కటిల్ చేసి సరిగా పని చేయకుండా చేస్తున్నాము. ఈ అగ్రికల్చర్ డిమాండు దీనిమీద నోటు చూస్తే చాలా బాగానే ఉంది. ఈ స్కీమ్సు ఇవన్నీ పేపర్లో పేయడానికి బాగానే ఉంటాయి. కాని యివి ప్రాక్టికల్‌గా దేశంలో లాభసాటిగా ఉన్నాయో చూస్తే మనకు అర్థం అవుతుంది. రైతు యొక్క వరిస్థితి యీనాడు దేశంలో చూస్తే, అగ్రికల్చరిస్టుగా చూచినట్లయితే అగ్రికల్చర్ డిమాండ్లు, అగ్రికల్చర్ డిపార్టుమెంటు యెట్లా పని చేస్తోంది అర్థం అవుతుంది. ప్రజలలో ఉన్నటువంటి అన్ని సెక్షన్స్‌లో దోచుకోబడుతున్నటువంటి, దారుణంగా నెగ్లక్టు చేయబడుతున్నటువంటి డిజ్‌హానర్ చేయబడుతున్నటువంటివాడు ఒక్క రైతే. మిగిలిన వర్గాలకు యేదో రకంగా రక్షణ ఉంటోంది. కాని యీ అగ్రికల్చరిస్టుకు రక్షణ ఉండటంలేదు. ఇన్ని కోట్ల రూపాయలు అగ్రికల్చరిస్టుల మేలుకోసం ఖర్చుపెడుతున్నామంటే యిన్ని స్కీమ్సు చేస్తున్నామంటే దీని ఫలితం రైతుమీద కనిపించకపోతే యిన్ని కోట్ల రూపాయలు యే మైపోతున్నాయో మనకు అర్థంకాదు. ఇంకా వేరే వివరాలు చెప్పవలసిన పనిలేదు. ఈనాడు సొసైటీలో లోయర్ స్టేటస్‌లో ఉన్నవాడు రైతే. ఈనాడు అగ్రికల్చర్ డిమాండులో యిచ్చినటువంటి డబ్బు అంతా రైతుకు ఉపయోగకరంగా కాకుండా మరొకచోటికి యెక్కడికో పోతోంది. దానిని చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. మరి చొక్కారావుగారు అది చేస్తున్నాము, ఇదిచేస్తున్నాము అనేక స్కీమ్స్ చేస్తున్నామంటారు. కాని అట్లాచేస్తూ ఉంటే రైతు యెందుకు బాగుపడటంలేదు ? గవర్నమెంటు ఆఫీసు వాళ్ళకు జీతాలు పెంచుతూ డబ్బు ఆ విధంగా పోతోంది, కాని రైతుకు రావడంలేదు. ఈ ఫలితం రైతుకు రానంత వరకు యిదంతా వేస్టే. అందువల్ల రైతుకు మన గవర్నమెంటు ఒక రూపాయిలో కనీసం 20 పైసలు, 25 పైసలయినా రైతుకు చెందకపోతే యిది ఊరికే కాయితాలు దండుగతప్ప వేరే ప్రయోజనంలేదు. ప్రతి డిపార్టుమెంటులో కంటె అగ్రికల్చర్ డిపార్టుమెంటులో కొన్ని సర్వీసెస్ తీసుకున్నట్లయితే చాలా ఏనామలీస్ ఉన్నాయి. ఫీల్డు అసిస్టెంట్ అని, సబ్ అసిస్టెంట్ అని రెండు కేడర్స్ ఉన్నాయి. డిపార్టుమెంటు 1971 లో యీ రెండు ఒకటే కేటగిరి చేయాలని ఒకనోటు యిచ్చింది. కాని యిది 1971 నుంచీ గవర్నమెంటు దగ్గర యెందుకు పెండింగులో ఉందో ఆర్థంకావడంలేదు. ఇప్పటికి 5 సంవత్సరాలు గడిచిపోయింది. డిపార్టుమెంటువారు యీ రెండు కేటగిరీస్ చేసే ఫంక్షన్స్ ఒకటి అని, అందువల్ల వీటిని రెండు కలపవలసిన అవసరం ఉందని 1971 నోటులో క్లియర్‌గా యిచ్చారు. కావాలంటే ఆ రిఫరెన్స్ నంబరు యిమిటంటే ఎప్టాబ్లిష్‌మెంటు 74. 4286, 70 డేటెడ్ 11-1-71. అందులో క్లియర్‌గా వ్రాశారు. కాని యింతవరకు వారికేమి రిలీఫ్ రావడంలేదు. అట్లాగే డిస్‌పారిటీకూడా కన్పిస్తోంది. సబ్ అసిస్టెంట్ నుంచి అగ్రికల్చర్ ఆఫీసరు కావడానికి

12.00 p.m.

ఆదాయం, ఎక్కువ ఆదాయం, వీటిని సమీకరించి సక్రమంగా వినియోగించే విధానములో, కోఆపరేటివ్ డిపార్టుమెంటు విధానాన్ని పుపయోగించాలి, యిందులో వున్నటువంటి నాన్ అఫిషియల్ నాయకత్వం లోపభూయిష్టంగా వుంది. దీనిని అభివృద్ధి చేయడానికి తగినటువంటి శ్రద్ధ తీసుకోవాలి, అని కోరుతూ సెలవ తీసుకుంటున్నాను.

(శ్రీ ఎస్. అనంత రెడ్డి (ఇబ్రాహింపట్టణం):— అధ్యక్షా, ప్రభుత్వం వారు ప్రవేశ పెట్టిన 135 కోట్ల డిమాండ్సును అని. ంటిని బలపరుస్తున్నాను ఇందులో 95 కోట్లు అగ్రికల్చర్ డిపార్టుమెంటుకు పెట్టారు, యిది యీ రాష్ట్ర అవసరాలనుబట్టి చూస్తే చాలా తక్కువ అని మనవిచేస్తున్నాను, అయినా మనకు వున్న వనరులను బట్టి ఆ విధంగా చేశారని అనుకోక తప్పదు. మన రాష్ట్రంలో అన్ని ప్రదేశాలు ఒకతీరుగాలేవు, జాగ్రఫికల్ కండిషన్సుగాని, నీటిపారుదల సౌకర్యాలుగాని, వర్ష పాతంగాని ఒకే విధంగాలేవు క్లయిమేట్ కండిషన్సు ఒ విధంగా లేవు, కాబట్టి ఏపరిస్థితులలో ఎటువంటి స్కీమ్స్ తీసుకుంటే రైతులకు అభివృద్ధి అవుతుంది,తద్వారా రాష్ట్రానికి లాభం కలుగుతుందనే ఆలోచించి అట వంటి స్కీమ్సును తీసుకోవాలి. అన్ని ప్రాంతాలలో ఒకేతీరు స్కీమ్సు తీసుక వడం అంటే దూరదృష్టి వున్నట్లు కన్పించడంలేదు. మన రాష్ట్రములో యింటెన్సివ్ అగ్రికల్చరల్ ఏరియా ప్రోగ్రాం అని షుగర్ కేన్, టుబాకోలాంటి వాటి స్పెషలైజ్ స్కీమ్సు స్పెషల్ ప్రాంతాలలో, తీసుకుంటున్నారు. యివి చాల శాస్త్రీయమైన దృష్టితో తీసుకోబడినవి బాగా పని చేస్తున్నవని తెలుస్తున్నది అయితే కొన్ని ప్రాంతాలలో, నీరు సంమృద్ధిగా లభించదో, ఆ పొలాలలో ప్లాన్ కల్టివేషను కొరకు ఎక్కువ శ్రద్ధ తీసుకోవడం మంచిది గాదు, అది అశాస్త్రీయంగా వుంటుంది కొన్ని ఆవ్ల్యాండ్ ఏరియాస్ వున్నవి, వర్షపాతంలేదు, బా నీరు లేదు వరిచేను పెంచుకుంటూ యింటెన్సివ్ ప్రొడక్షన్ స్కీము తీసుకుంటే అది లాభసాటిగా వుండదు, అక్కడ తీసుకునే స్కీమ్సు వేరే వుంటవి, ఉదాహరణకు, కర్నూలు చిత్తూరు, హైదరాబాద్, నల్లగొండ, మెదక్ లాంటి జిల్లాలలో అప్ లాండు ఏరియాస్, డ్రై ఏరియాస్ వున్నవి. పెద్ద పెద్ద పట్టణాలు పరిసరాలు వున్నవి. అక్కడ హార్టికల్చరల్ డెవలప్ చేయడం మంచిది, దానివల్ల రైతుకు లాభం వుండి రాష్ట్రము మొక్క ముఖ్యమైన అవసరాలు తీరుతాయని మనవి చేస్తున్నాను మన రాష్ట్రములో హార్టికల్చర్ డెవలప్ మెంటు కొరకు కేటాయించింది చాలా తక్కువ వ్యవసాయబడ్జెటులో 3 పర్సంటు వుంది, యిది చాలా శోచనీయమైన టువంటి విషయం,ముఖ్యమైనశాఖ,డిప్యూటి డైరక్టరును వేశారు సరిపోయి నటువంటి సిబ్బందిలేదు, ప్రతి డిస్ట్రిక్టులో అగ్రికల్చరల్ అసిస్టెంటు ద్వారా దీని కార్యక్రమాలు జరుపుకుంటున్నారు అయితే ఈ సిబ్బంది ఎలాకేపనులో చాలా హస్యాస్పదంగా ఉందని మనవిచేస్తున్నాను. ప్రతి డిస్ట్రిక్టుకు సరిపోయే స్కీము తీసుకొని ఒక డిప్యూటీ డైరక్టరును వేసినా లేక స్టేట్ లెవెల్ లో సీనియర్ జాయింటు డైరక్టరును వేసి అయినా సరే ఈ కార్యక్రమాన్ని నడిపితే చాలా లాభసాటిగా ఉంటుందని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో కాటన్ చాలా అభివృద్ధి చెందినది, 1971-72

సంవత్సరంలో 3 1/2 లక్షల హెక్టార్లు ఉంటే 1974-75లో దాదాపు 4 1/2 లక్షల హెక్టార్లకు పెంచుకోగలిగాము. హెక్టారుకు 250% వరకు ఈల్డు సాధించాము. ఇది చిన్న విషయం కాదు. సెంట్రల్ గవర్నమెంటువారు ఇన్‌సెంటివ్ స్కీమ్స్ ఎన్నో ఉన్నాయి. సబ్సిడైజ్డు స్కీమ్స్ ఉన్నాయి. కొన్ని పరిమిత మైన ప్రాంతాలకు ఈ స్కీమ్స్ పోతున్నాయి మిగతాచోట్ల ఈ అవకాశాలు ఉన్నా ఆ ప్రాంతాలను నెగ్లెక్టు చేస్తున్నారని నేను భావిస్తున్నాను. వచ్చే సంవత్సరం ఆ ప్రాంతాలకు ఈ సెంట్రల్ గవర్నమెంటు ఇన్‌సెంటివ్ స్కీమ్స్‌ను విస్తరింపజేయాలని మనవిచేస్తున్నాను ఉదాహరణకు కర్నూలు డిస్ట్రిక్టుకు ఆనుకొని ఉన్న మహబూబ్‌నగర్ డిస్ట్రిక్టు ఏరియాలో కాని, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం, నల్గొండ ప్రాంతాలలో కాని - ఎక్కడైనా ఈ ఇన్‌సెంటివ్స్ ఇచ్చి కాటన్ పంటను ఎక్కువ చేయడానికి వీలుంది అవి కొన్ని చోట్లకే పోకుండా ఎక్కడైతే కాటన్ ఎక్కువ పండించడానికి వీలు ఉందో అక్కడికి ఈ ఇన్‌సెంటివ్ స్కీమ్స్ వచ్చేట్లు చూడాలని కోరుతున్నాము. మార్కెటింగు శాఖను గురించి ఒక మంచి పని జరిగింది. అడ్వయిజరీ బోర్డు ఒకటి వేశారు. అందులో ముగ్గురు శాసన సభ్యులను, ముగ్గురు ఫార్మర్స్‌ను వేసారు. మొత్తం 18 మంది సభ్యులలో 12 మంది నాన్ అఫిషియల్స్‌ను వేశారు అది చాలా మంచి విషయం. ఉన్న మార్కెట్ యార్డులో ఏమి పని జరుగుతుందో చూడాలి. అక్కడ రైతులను పీడించుకొని తినేవారున్నారు. అక్కడున్నటువంటి డీలర్స్ను సగానికి సగం తినివేస్తున్నారు. రైతులకు లాభసాటిగా లేదు మార్కెటింగు డిపార్టుమెంటుకు సరిపోయే సిబ్బంది లేక పోవచ్చు. ఏమైనా వారు ప్రతి మార్కెటింగు యార్డులో పెడ్డింగు అయ్యే సమయంలో సి. ఐ డి రూపంలో పోయి అక్కడ ఏమి జరుగుతున్నదో క్షుణ్ణంగా పరిశీలిస్తే ప్రభుత్వానికి తెలుస్తుంది. అక్కడి హృదయ విదారకమైన విషయం ప్రభుత్వానికి అర్థం అవుతుంది. రైతులు పండించి అక్కడకు తీసుకొనిపోవడమే కాని వారు పండించిన పంటకు ఎంత రేటు వస్తుందో, వారి గతి ఏమౌతుందో కూడా తెలియని పరిస్థితి ఉంటుంది. మోండేదారు దయా దాక్షిణ్యాలమీద ఆధారపడవలసి వస్తున్నది. దీనిని ఎంత తొందరగా సవరిస్తే అంత మంచిదని మనవిచేస్తున్నాను.

ఫారెస్టు డిపార్టుమెంటు గురించి చాలామంది సభ్యులు చెప్పారు: అడవులు నిర్దాక్షిణ్యంగా నాశనం చేయబడుతున్నాయి. దీనికి గవర్నమెంటు సిబ్బందే ఖాధ్యులు అని చెప్పడానికి వీలులేదు అన్ని లెవెల్సులో కూడా ఇది నడుస్తున్నది. కొన్నికొన్ని చోట్ల నాన్ అఫిషియల్ శక్తులు కూడా ఈ నాశనానికి చేదోడువాదోడుగా ఉంటున్నాయి. హైదరాబాద్ డిస్ట్రిక్టుకు సంబంధించి నేను ఒక సంవత్సరంనుంచి చాలా దగ్గరగా చూస్తున్నాను. అక్కడ దొంగతనంగా కట్టెలు కొట్టుకొని అమ్ముకునే వారిమీద గట్టిగా చర్యలు తీసుకొంటున్నారు. దొంగచాటుగా తీసుకువి వెళ్ళే బండ్ల సంఖ్య తక్కువ అవుతున్నది. లారీలు కూడా తక్కువ అయినాయి. ఇప్పుడు కొంత కిందిలెవెల్‌లో ఫీడింగు జరిగింది. ఎక్కడైతే తప్పు జరిగిందో అక్కడ శిక్ష ఇవ్వక తప్పదు. ఇంకొకవైపు తప్పులు చేసేవారిని ఫీడింగు చేయవద్దని వేరువేరు శాఖలను ఇవ్వడం మంచిది కాదని మనవి

చేస్తున్నాను. ఎవరు తప్పు చేసినా తప్పే. మతం కులం ప్రభుత్వం చూడాలి ఎంత పెద్ద హోదాలో ఉన్నా, ఎవరైనా తప్పుచేస్తే శిక్ష ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఈ అన్‌కల్టివబుల్ వేస్టు లాండ్సు రెవిన్యూ శాఖ క్రింద ఉన్నాయి. ఈ అన్‌కల్టివబుల్ వేస్టు లాండ్సును ఫారెస్టు డిపార్టుమెంటుకు అతిత్వరగా బదిలీ చేయించి అక్కడ కూడా ఫారెస్టు స్కీము చేసుకుంటే మంచిదని మనవిచేస్తున్నాను.

ఇప్పుడు అగ్రికల్చర్ యూనివర్శిటీ చాలా గణనీయమైన పనిచేస్తున్నది. హైదరాబాద్ జిల్లాలోను, మరొక 4, 5 జిల్లాలలో కొన్ని బ్లాక్సులో అగ్రికల్చర్ యూనివర్శిటీ తరపున ఎక్‌స్టెన్షన్ ఆఫీసర్సును వేసారు. వారు బాగా పని చేస్తున్నారు. మన డిపార్టుమెంటు ఎక్‌స్టెన్షన్ ఆఫీసర్సును వేశారు. వారుబాగా పని చేస్తున్నారు మన డిపార్టుమెంటు ఎక్‌స్టెషన్ ఆఫీసర్సు ఉన్నారు వారిని చిన్న చూపు చూడడం కాదు, వారి మీద మోయలేని భారం వేస్తున్నాము. ఎక్‌స్టెన్షన్ వింగును పూర్తిగా ఎక్‌స్టెన్షన్ పని వరకే పరిమితం చేయాలని నిర్ణయం తీసుకున్నాము ఇన్‌పుట్స్ సప్లయి కోసం, వేరే సర్వీసెస్ కోసం వారిని డైవర్టు చేయకూడదని నిర్ణయం తీసుకొనడం చాలా మంచిది. అయితే అగ్రికల్చర్ ఎక్‌స్టెన్షన్‌కు బ్లాకు లెవెల్‌లో ఎక్‌స్టెన్షన్ ఆఫీసర్సు చాలా చక్కగా పనిచేస్తున్నారు. కాబట్టి అన్ని బ్లాక్సులోను అగ్రికల్చర్ యూనివర్శిటి నుంచి ఒక్కొక్క ఎక్‌స్టెన్షన్ ఆఫీసరును పెడితే బాగుంటుందేమో ఆలోచించాలని కోరుతున్నాను. ఎక్కడైతే నీటి వసతి తక్కువ ఉందో, ఎక్కడైతే బావుల ద్వారా వ్యవసాయం చేయబడుతుందో అక్కడవేరే పంటలు వరి మొదలైనవి వేయడానికి సదుపాయం లేనిచోట్ల ఈ పండ్ల తోటలకు, వెజిటబుల్ తోటలకు ప్రాముఖ్యత ఇచ్చి చేయకపోతే అక్కడి ప్రజలకు మోసం ఉండదని మనవి చేస్తున్నాను. వారికి పళ్ళతోటలకు, కూరగాయలతోటలకు శాస్త్రీయమైన సౌకర్యాలు ఇచ్చి అభివృద్ధిపరచాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

Sri N. Venkatratnam :— Sir, the Hon. Minister is not present. In duty bound I have to point out certain points in this Demand. అగ్రికల్చర్ యూనివర్శిటి మన రాష్ట్రంలో చాలా బాగా పనిచేస్తున్నది. కాని ఆ అగ్రికల్చర్ యూనివర్సిటికి మన ప్రభుత్వం తగినంత డబ్బు ఇవ్వడంలేదు. ఆ అగ్రికల్చర్ యూనివర్సిటీకి డబ్బు ఇస్తే చాలా బాగా పని చేయడానికి అస్కారం ఉంటుంది. అదృష్టవశాత్తు దానికి వైస్ చాన్సలర్‌గా శ్రీ కృష్ణారావుగారు ఉన్నారు. వారు చాలా ఎఫిషియంటు, హోనెస్టు. It is only fortunate for our State to have him as Vice-Chancellor, కాని ఏమి లాభం ? వారికిచ్చే డబ్బు ఏమిలేదు. అగ్రికల్చర్ యూనివర్శిటీ కొత్త యూనివర్శిటీ కనుక సర్వీసు కండిషన్సు బాగా ఉంటాయని స్టాఫ్ అంతా వెళితే అక్కడ వారికి జీతాలు సరిగాలేవు. వారి పేరెంటు డిపార్టుమెంటులో ఉంటేనే మంచిదని వారు అనుకొంటున్నారు.

అటువంటి వాళ్ళు మా జీతాలు సంగతి ఏమిటంటే గవర్నమెంటు 12.00 p.m.
నుంచి మాకు డబ్బు రావడంలేదు మీకు జీతాలు పెంచే ఉస్కారం యెక్కడఉంది. అంటున్నారు ? ఆరకంగా గవర్నమెంటు యీ ఫంక్షన్సును స్కూటిన్ చేస్తోంది. మనకు లాభసాటిగా వాడుకోవలసిన అగ్రికల్చర్ యిన్సిట్యూషన్‌ను దీనిని స్కూటిల్ చేసి సరిగా పని చేయకుండా చేస్తున్నాము. ఈ అగ్రికల్చర్ డిమాండు దీనిమీద నోటు చూస్తే చాలా బాగానే ఉంది. ఈ స్కీమ్సు ఇవన్నీ చేవర్లో వేయడానికి బాగానే ఉంటాయి. కాని యివి ప్రాక్టికల్‌గా దేశంలో లాభ సాటిగా ఉన్నాయో చూస్తే మనకు అర్థం అవుతుంది. రైతు యొక్క పరిస్థితి యీనాడు దేశంలో చూస్తే, అగ్రికల్చరిస్టుగా చూచినట్లయితే అగ్రికల్చర్ డిమాండ్లు, అగ్రికల్చర్ డిపార్టుమెంటు యెట్లా పని చేస్తోంది అర్థం అవుతుంది. ప్రజలలో ఉన్నటువంటి అన్ని సెక్షన్స్‌లో దోచుకోబడుతున్నటువంటి, దారుణంగా నెగ్లక్టు చేయబడుతున్నటువంటి డిక్‌హానర్ చేయబడుతున్నటువంటివాడు ఒక్క రైతే. మిగిలిన వర్గాలకు యేదో రకంగా రక్షణ ఉంటోంది. కాని యీ అగ్రికల్చరిస్టుకు రక్షణ ఉండటంలేదు. ఇన్ని కోట్ల రూపాయలు అగ్రికల్చరిస్టుల మేలుకోసం ఖర్చుపెడుతున్నామంటే యిన్ని స్కీమ్సు చేస్తున్నామంటే దీని ఫలితం రైతుమీద కనిపించకపోతే యిన్ని కోట్ల రూపాయలు యేమైపోతున్నాయో మనకు అర్థంకాదు. ఇంకా వేరే వివరాలు చెప్పవలసిన పనిలేదు. ఈనాడు సొసైటీలో లోయర్ స్టేటస్‌లో ఉన్నవాడు రైతే. ఈనాడు అగ్రికల్చర్ డిమాండులో యిచ్చినటువంటి డబ్బు అంతా రైతుకు ఉపయోగకరంగా కాకుండా మరొకచోటికి యెక్కడికో పోతోంది. దానిని చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. మరి చొక్కారావుగారు అది చేస్తున్నాము, ఇదిచేస్తున్నాము అనేక స్కీమ్స్ చేస్తున్నామంటారు. కాని అట్లాచేస్తూ ఉంటే రైతు యెందుకు బాగుపడటంలేదు ? గవర్నమెంటు ఆఫీసు వాళ్ళకు జీతాలు పెంచుతూ డబ్బు ఆ విధంగా పోతోంది, కాని రైతుకు రావడంలేదు. ఈ ఫలితం రైతుకు రానంత వరకు యిదంతా వేస్టే. అందువల్ల రైతుకు మన గవర్నమెంటు ఒక రూపాయిలో కనీసం 20 పైసలు, 25 పైసలయినా రైతుకు చెందకపోతే యిది ఊరికే కాయితాలు దండుగతప్ప వేరే ప్రయోజనంలేదు. ప్రతి డిపార్టుమెంటులో కంటె అగ్రికల్చర్ డిపార్టుమెంటులో కొన్ని సర్వీసెస్ తీసుకున్నట్లయితే చాలా పనామలీస్ ఉన్నాయి. ఫీల్డు అసిస్టెంట్ అని, సబ్ అసిస్టెంట్ అని రెండు కేడర్స్ ఉన్నాయి. డిపార్టుమెంటు 1971 లో యీ రెండు ఒకటే కేటగిరి చేయాలని ఒకనోటు యిచ్చింది. కాని యిది 1971 నుంచీ గవర్నమెంటు దగ్గర యెందుకు పెండింగులో ఉందో అర్థంకావడంలేదు. ఇప్పటికి 5 సంవత్సరాలు గడిచిపోయింది. డిపార్టుమెంటువారు యీ రెండు కేటగిరీస్ చేసే ఫంక్షన్స్ ఒకటి అని, అందువల్ల వీటిని రెండు కలపవలసిన అవసరం ఉందని 1971 నోటులో క్లియర్‌గా యిచ్చారు. కావాలంటే ఆ రిఫరెన్స్ నంబరు ఏమిటంటే ఎస్టాబ్లిష్‌మెంటు 74. 4286, 70 డేటెడ్ 11-1-71. అందులో క్లియర్‌గా వ్రాశారు. కాని యింతవరకు వారికేమి రిలీఫ్ రావడంలేదు. అట్లాగే డిప్ పారిటీకూడా కన్పిస్తోంది. సబ్ అసిస్టెంట్ నుంచి అగ్రికల్చర్ ఆఫీసరు కావడానికి

రూల్సు ప్రకారం చూస్తే ఒక ప్రాంతానికి ఉంది కాని వేరే ప్రాంతానికి లేదు. అంటే తెలంగాణాలో నేమ్ ధ్యూటి చేస్తున్నటువంటి సబ్ ఆసిస్టెంటు అసిస్టెంటు అగ్రికల్చర్ ఆఫీసరు కావచ్చును కాని, ఆంధ్ర ప్రాంతములో కావడానికి వీలు లేదు. అట్లాగే ఆసిస్టెంటు అగ్రికల్చర్ ఆఫీసరుగా చేస్తున్నటువంటివారు అసిస్టెంటు డైరక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ కావాలంటే తెలంగాణాలో ఉన్నవాళ్ళకే ప్రమోషన్సు వస్తున్నాయి కాని, ఆంధ్రా రీజియన్‌లో రావడంలేదు. దానికి ప్రొవిడెన్షియల్ ఆర్డర్ వచ్చింది, సిక్స్‌పాయింట్ ఫార్ములా ప్రకారం చేస్తున్నాము, అందువల్ల తెలంగాణావారికి చేస్తున్నామని సెక్రటరీగారి రిప్లయిలో ఉంది. ఆసలు యింటిగ్రేటెడ్ లిస్టు అని 1960లోతయారుచేశారు. ఆ లిస్టు యిప్పటివరకు అమలు పరచకుండా 1973-74లో ప్రొవిడెన్షియల్ ఆర్డర్ వచ్చింది. కనుక దాని ప్రకారం యివ్వడానికి వీలులేదని అనేది సర్వీసెస్‌లో యెంత ఫ్రస్టేషన్ వస్తోందో ఆలోచించండి. 1960లోని యింటిగ్రేటెడ్ లిస్టు సర్వీసు కమీషన్ వారి లిస్టులో ఉంటే యీనాటి వరకు దాదాపు 140, 150 మంది ప్రమోషన్స్ లేకుండా రిటైర్ అయిపోయి, యిక్కడ తెలంగాణా ప్రాంతంలో 2 సంవత్సరాలు 3 సంవత్సరాలు క్రితము అగ్రికల్చర్ ఆఫీసరుగా పని చేసినవారు అగ్రికల్చర్ అసిస్టెంటు డైరక్టరు అయిపోతున్నాడు. అట్లాగే సబ్ ఆసిస్టెంటు అసిస్టెంటు అవుతున్నాడు. కాని యీ విధంగా ఆంధ్రప్రాంతంలో కావటంలేదు. మనము యింటిగ్రేషన్ కోసం తెగబాదుకుంటూ చూసుకుంటే యీ సర్వీసెస్‌లో అధికభాగం ఆంధ్రప్రాంతంలో ఉన్నారు. తేడా చూపించడం కోసం ఆనడం లేదు. కాని యీ సిక్స్‌పాయింట్ ఫార్ములా పేరుతో యీ సర్వీసెస్‌లో ఎంత నిరుత్సాహం లేవదీస్తున్నారో మనవిచేస్తున్నాను. ఈ డిపార్టుమెంటులో తేడా యిట్లా ఉందంటే అందులో మన చొక్కారావుగారి హైములో కూడా కంటిన్యూ అవుతుందోదని అక్కడ ఇంతకు ముందుజరిగిన కరస్పాండెన్స్‌వల్ల తెలిసింది. ఈ విషయం గురించి వర్కింగ్ కమిటీ తగిన చర్య తీసుకోకపోతే చాలా బేడ్ రిజల్టు వచ్చే అవకాశం ఉంది. తర్వాత యీ కోఆపరేషన్ చాలా ప్రగతిపథంలోకి పోతోంది. ఇది యెంత పెద్ద చెట్టయితే దానికి అంత పెద్ద వేరు పుడుతుంది. అట్లాగే ఈ కోఆపరేషన్ ఎంతమంచిదో దీనిలో యెంత చారుణంగా కరప్షన్ జరుగుతోందో అందరికి తెలుసు, గవర్నమెంటు కూడా ఒప్పుకుంటోంది. ఇందులో వేల, లక్షలు రూపాయలు కరప్షన్ ఉంటుంది. కాని యిది నాన్ అఫిషియల్స్ చేస్తున్నది వారి మీద యాక్షన్స్ తీసుకుంటున్నామంటారు. దీని కోసం వర్కింగ్ కాపీ పెట్టినామని నోటులో యిచ్చారు. అది సంతోషకరమైన విషయం. తమకు తెలిసు యిదివరకు ప్రైమరీ సొసైటీస్‌లో ఉన్న మనుష్యులను మెంబర్‌షిప్‌గా తీసుకొని తతిమ్మావాళ్ళకు యిచ్చేవారు కాదు. ఆ ప్రయిమరీ సొసైటీస్ నుంచి పెద్ద సొసైటీకి ఎలక్షన్ కూడా చేసి నంస్థలలాగ తయారు చేశారు. అటువంటిది లేకుండా యిప్పుడు మెంబర్సుకావచ్చునని ఒక అమెండుమెంటు తీసుకువచ్చారు. ఇది చాలా సంతోషకరమైన విషయం. తర్వాత యిందులో యిది వరకు ఎం.ఎల్.ఏ. అయినటువంటి శివయ్యగారితో ఒక కమిటి వేస్తే ఆ కమిటి రిపోర్టు కూడా వచ్చింది. ఆయన చాలా ఉపయోగకరమైన రికమండ్స్ చేశారు. కాబట్టి

అందులో ఉన్నవి యే కొద్దిగా అమలు చేస్తున్నామంటారు. కాని యీ కోఆపరేటివ్ ఫార్మింగ్ సోషలిజానికి మూలస్తంభం వంటిది దీని ఎంకరేజ్ చేయకుండా మనము సోషలిజం వెపు పోతున్నామంటే, దానిని అనకూడదు. మన రాష్ట్రంలో కోఆపరేటివ్ ఫార్మింగ్‌కు 50 వేల రూపాయలదాకా పెంచామని ఒక నోటులో వారిశారు. ఇది సంతోషించవలసిన విషయం, దానిని వారియడం కాకుండా, యింప్లిమెంటులో చేస్తామని అంటున్నారు. అట్లా అనడంలో లోపం లేదు. దానిని త్వరగా యింప్లిమెంటేషన్ లోకి తీసుకురావాలని యీనాడు మనము అడగలము. ఈ సి. ఎల్. యమ్. బి. గురించి నాకు ప్రాక్టికల్‌గా తెలుసు. ఇక్కడ ఉన్నటు వంటి పర్సనల్ ఇన్‌చార్జి యీ సభాపతిగారు వచ్చిన తర్వాత నా అనుభవంలో ఆయన చాలా చురుకుగా పనిచేస్తున్నారని, యీ ప్రయిమరీ సొసైటీకి వెళ్ళి వాళ్ళందరిని ఉత్తేజవంతం చేస్తున్నట్లు నా స్వానుభవం.

ఆ రకంగా ప్రతివారు చేసేటట్లయితే పర్సనల్ యిన్‌చార్జెస్ మీద ఉన్నటు 12-40 p. m
వంటి దుష్టమైన పేరు పోతుందని మనవి చేస్తున్నాను. ఈనాడు ట్రాక్టర్స్‌కు చాల ఎక్కువ డిమాండ్ యున్నది. అందులో యింపోర్టెడ్ ట్రాక్టర్స్‌కు పెద్ద డిమాండ్ యున్నది. ఈ యింపోర్టెడ్ ట్రాక్టర్‌ను ఆగ్రోయిండస్ట్రీస్ కార్పొరేషన్ ద్వారా, కమర్షియల్ బ్యాంక్ ద్వారా యిస్తున్నారు. అదే ఎల్. ఎమ్. బి. ఎస్. ద్వారా యిచ్చినట్లయితే సక్రమమైన ధరకు వస్తుంది ఆగ్రోఇండస్ట్రీస్ వారు అయితే వారు కొంత పైన వేసి యిస్తున్నారు. కమర్షియల్ బ్యాంక్ అయితే వారు లక్షా తొంబది ఆంక్షలు పెట్టి యిస్తున్నారు. షుగర్ బజార్స్, కన్‌స్యూమర్ సొసైటీస్ చూసినట్లయితే ఈనాడు పుట్టగొడుగులు లాగా ప్రతి చోట వస్తున్నాయి. అన్ని సొసైటీస్‌కు నష్టం వస్తున్నాయి. ప్రధాన కారణం సరైన మేనేజిమెంటు లేకపోవడం ఒకటి. తీసుకువచ్చే పొడక్ట్సు, మెయిన్‌గా ఎసెన్షియల్ కమొడిటీస్ వరకు డిస్ట్రిబ్యూట్ చేయించడం కనబడుతున్నది. ఈ సొసైటీస్‌కు యివ్వన్ని అనవసరం. కాని దీనికే ప్రధానంగా కావాలనేటట్లయితే ఏ వస్తువు అయినా ఆ పొడక్షన్ సెంటర్ నుంచి కొనుక్కువచ్చి కన్‌స్యూమర్‌కు యిచ్చే ప్రయత్నం చేయాలి. ఉదాహరణకు చింతపండు యున్నది. తక్కిన వ్యాపారస్తులలాగా బజారులో కొనుక్కువచ్చి యివ్వడం వల్ల ఓవర్ హెడ్ చార్జెస్ సొసైటీలలో ఎక్కువ ఉంటాయి. అట్లా కాకుండా చింతపండు ఎక్కడైతే ఉత్పత్తి అవుతుందో అక్కడనుంచి తీసుకువచ్చి యివ్వగలిగితే లాభ సాటి అవుతుంది గాని లేకపోతే లేదు. వుమెన్ వెల్‌ఫేర్ సొసైటీస్ అని పెట్టారు. డిస్టిట్యూట్ వుమెన్, విడోస్ అని వీరికి పరిమితం చేశారు. వారే కాకుండా మిడిల్ క్లాసెస్ లో ఉన్న వారు, ఎకవమికల్లీ బాక్‌వర్డ్ లేడీస్ చాల మంది యున్నారు. వీరికి కూడ ఈ సొసైటీస్ ఆర్గనైజ్ చేసినట్లయితే ఉపయోగం ఉంటుంది. డెస్టిట్యూట్స్ వరకే పరిమితం చేసినట్లయితే ఉపయోగం లేకుండా పోతుంది.

స్మాల్ ఫార్మర్స్‌కు లోన్స్ యిచ్చే విషయంలో, లాంగ్ టరమ్, పార్టు టరమ్, ఈ సొసైటీస్ మంచి ప్రయోజనం సాధించగలుగుతున్నాయి. కాని

డైవర్సిఫైడ్ సొసైటీస్ ఉన్నాయి. కొన్ని లోన్స్ అగ్రికల్చర్ డిపార్టుమెంట్, కొన్ని లోన్స్ సొసైటీస్, కొన్ని లోన్స్ ఎల్. ఎమ్. బి. స్ యిట్లా అనేకం ఉన్నాయి. అట్లా కాకుండా రైతులకు యిచ్చే లోన్స్ ఎన్ని రకాలు ఉన్నా తూర్పి సొసైటీస్ రైతులకు పంచేటట్లయితే డైరెక్టు చానెల్ వస్తుంది. వారికి ఉపయోగపడుతుంది. లేబర్ కాంటాక్టు సొసైటీస్ ఉన్నాయి. వీటికి గవర్నమెంట్‌లో ఎంకరేజ్‌మెంట్ లేదు. అవి కూడ ఎంకరేజ్ చేయవలసిన అవసరం యున్నది. మార్కెటింగ్ విషయంలో యిదివరకు చాల సూచనలు చేసి ఉన్నా ఒకటి మాత్రం మనవి చేస్తున్నాను. మార్కెటింగ్ సొసైటీస్ లో ఉన్న లాభాన్ని పదే పదే చెపుతున్నాను. ఎలక్టెడ్ మెంబర్స్ కంటె నామినేటెడ్ మెంబర్స్ ఎక్కువ ఉన్నారు. అది డెమోక్రాటిక్ సిస్టమ్‌లో ఉండవలసింది కాదు. దానిని తీసివేయవలసిందని చెపుతూ యింతటితో ముగిస్తున్నాను.

శ్రీ కాజా రామనాధం (ముదినేవల్లి):— అధ్యక్షా, వ్యవసాయ ప్రాధాన్యత కలిగిన రాష్ట్రమై పల్లెటూళ్ళలో ఎక్కువ జనం నివసించే రాష్ట్రంలో— ఈ రోజున ఉన్నటువంటి డిమాండ్స్ ప్రత్యేకంగా గ్రామాలకు, వ్యవసాయానికి సంబంధించిన డిమాండ్స్ అవడంతో చాల ప్రధానమైన డిమాండ్స్. వ్యవసాయ డిమాండ్ పైన మాట్లాడేటప్పుడు ప్రథమంగా మనం వ్యవసాయమంత్రి గారిని అభినందించాల్సి ఉంటుంది. వ్యవసాయ పద్దు వచ్చినప్పుడల్లా ప్రభుత్వం, మంత్రి గారు కావలసిన శ్రద్ధ తీసుకోనడం లేదని, ఎరువులు, విత్తనాలు, కావలసిన క్రెడిట్ వ్యవసాయదారులకు లభ్యం కావడం లేదని పదే పదే విమర్శించడం జరుగుతూ ఉంది. గత రెండు సంవత్సరాలుగా చొక్కారావు గారు వచ్చిన తరువాత మనకు ఫర్టిలైజర్ పొజిషన్ చాల అభివృద్ధి చెందడం, ఈ రోజున సమృద్ధిగా ఫర్టిలైజర్ లభ్యం కావడం, దానితో పాటు విత్తనాలు కూడ కావలసినంత రావడం ప్రతి ఒక్కరికి తెలిసిన విషయమే. కాకపోతే ఏ అభివృద్ధి సాధించినప్పటికి గ్రామాలలో వ్యవసాయదారులను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు యిది చాలదు అనే చెప్పాల్సి ఉంటుంది. గాని ఈ యిచ్చిన మొత్తం వృధా అవుతుందనే దృష్టిగా ఆలోచించడం పొరపాటు అవుతుంది. ఎక్కడైనా లోపాలు ఉండే సవరించడానికి ఏదోవిధంగా ప్రభుత్వ దృష్టికి తేవడం బాగా ఉంటుంది. ఇచ్చిన మొత్తం 95 కోట్ల రూపాయలు పెద్ద మొత్తం అయినట్లయితే వ్యవసాయా: కి యింత కంటె తక్కువ అవుతుందని చెప్పినది కూడ న్యాయం అనిపించుకోదు. ఈరోజున ఫర్టిలైజర్ పొజిషన్ చూసినట్లయితే లోగడ బ్లాక్ మార్కెట్‌లో కూడ లభ్యం కానటువంటివి ఈ రోజున ఓపెన్ మార్కెట్‌లో కంట్రోల్ ధర కంటె తక్కువ ధరకు కావలసిన ఫర్టిలైజర్ బజారులో దొరుకుతున్నది. ఈ ఫర్టిలైజర్ పూర్తిగా వినియోగించుకోడానికి ఏ ప్రాంతానికి ఎంత అవసరమో, ఆ ప్రాంతానికి అంత పంపడానికి ప్రభుత్వం చాల ప్రత్యేక మైన శ్రద్ధ తీసుకుంటున్నది. ఎక్కడైనా కంప్లయింట్ ఉంటే, మాకు అందడం లేదని చెపితే దానిని సరఫరా చేయడానికి డిపార్టుమెంటు శ్రద్ధ తీసుకుంటున్నందుకు వారిని అభినందించవలసి ఉంటుంది. ఈ రోజున ఈ యింప్రూవ్డ్ ప్రొడక్షన్ సాధించగలిగాము అంటే ప్రభుత్వ ఆఫీసర్స్ తీసుకొన్న శ్రద్ధ వల్ల మనకు

వస్తున్న యిన్‌పుట్స్. హైఈల్డింగ్‌కు కావలసిన వెరైటీస్ వకాలంలో సప్లయి చేయడం వల్ల లభ్యం అవుతున్నది. అదే కాకుండా అధికారులు రాష్ట్రం అంతటా పర్యటించుతూ ఏ ప్రాంతాలకు ఏది అవసరమో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నందుకు ఆ అధికారులకు అభినందనలు తెలియజేస్తున్నాను. మనకు ఉన్న సమస్య ఫర్టిలైజర్స్ కాదు. దానిపైన ప్రభుత్వం తీసుకొన్న శ్రద్ధలో లోపం కాదు. మనకు ప్రత్యేకంగా కావలసింది—మన ధాన్యాన్ని మార్కెట్‌లో విడుదల చేసే సదుపాయం తక్కువగా యున్నది. ధరలు పడిపోతున్న సమయంలో రైతు నిస్సహాయంగా కొనుక్కోడానికి అవకాశం లేదనే దానిని గ్రహించి వారికి కావలసిన మార్కెటింగ్ సదుపాయం లభ్యం అయ్యేటట్లు చేయవలసి యున్నది. ఎఫ్. సి. ఐ. గాని.. వేరే ప్రభుత్వ ఏజన్సీలు కొంటున్నది ఏమాత్రం చాలదని చెప్పాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితులలో వారు ధాన్యాన్ని గిడ్డంగులలో పోసుకొనే అవకాశాలు, ఆ సౌకర్యాలు లేక రైతుల దగ్గర కొనడానికి వెనకాడుతున్నట్లు యున్నది. గిడ్డంగి సౌకర్యాలు ఏర్పాటు చేసి రైతు దగ్గర కొనే ఏర్పాటు చేయవలసి యున్నది. అధికోత్పత్తి సాధించాలని మనం రైతును ప్రోత్సహిస్తున్నాము. మనం ఎంతో ఉత్సాహం యిస్తున్నాము. కాని తీరా ప్రొడ్యూస్ చేసిన తరువాత రైతు చాల నిరుత్సాహ పడిపోవలసిన అవసరం ఏర్పడుతున్నది. కమర్షియల్ క్రాప్స్ ఉత్పత్తి చేయిస్తాము. ఈ రోజున మార్కెట్‌లో ఉన్న ధర చూసినప్పుడు వ్యవసాయ ఉత్పత్తులు అన్నిటికి ధరలు పడిపోయినాయి గాని వీటి నుంచి తయారుచేసే వస్తువులు, వినియోగదారులు ఉపయోగించుకొనే వస్తువులలో ఏ మాత్రం ధరలలో తేడా రాలేదు. గాని రైతుల దగ్గర కొనే వస్తువుల ధర పడిపోవడంతో రైతులకు నిరుత్సాహం కలిగి అధికోత్పత్తి సాధించడం తప్పు అనే దృష్టి కలుగుతున్నది. ఆ దృష్టి కలిగిన నాడు మరల ఎంత ప్రోత్సాహం కలిగించాలని అనుకున్నప్పటికి తిరిగి 12-50 p m
ఉత్పత్తి సాధించలేము. ఆ దృష్టి వారికి కలుగకముందే వారికి వున్న యిబ్బందులు తీర్చడానికి ప్రయత్నం చేయవలసి ఉంటుందని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. కమ్యూనిటీ సీడ్ ఫారమ్స్‌ను ప్రభుత్వం పెట్టడం జరుగుతోంది. ఆ విధంగా మనం చూసినప్పుడు వారుచేసే ప్రయత్నం అభినందనీయం. చాలా ప్రాంతాలలో సీడ్ వేసుకునే అవకాశం లేదు. నీరు వచ్చినప్పుడు సాగు చేసుకోడానికి చాలా అలస్యం అవుతోంది. యిక్కడ ఒక విషయం మనవిచేయవలసి ఉంది. కృష్ణాడెల్టా వంటి చోట్ల కొన్ని ఏరియాలను షెయిల్ అండ్ భూములను ముందు సాగు చేయించాలని, మిగతా వాటిని వెనుక సాగు చేయించాలనే దృష్టితో కమ్యూనిటీ నర్సరీలను ఏర్పాటు చేసారు. కాని కావలసినవి అకు లేక వ్యవసాయం చేయలేక పోవడంతో తిరిగి ఆలస్యంగావే వ్యవసాయం చేయడం జరుగుతోంది. అ సైన ఎర్లీగా టాగ్స్‌ప్లాంట్ అయే పొలాలలో కూడా ఆవిపేయడంవల్ల అక్కడ కూడా ఉత్పత్తిలో దెబ్బ వస్తున్నది. కమక ఇరిగేషను వారితో మాట్లాడి అక్కడ ఉత్పత్తి లోపించకుండా చూడాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. సహకార శాఖ విషయంలో యిటీవల సహకార చట్టంలో తెచ్చిన మార్పులు చాలా సంతోషించదగిన మార్పులు. ప్రతి ఒక్కరికి

సభ్యత్వం లభించే విధంగా కావలసిన ఏర్పాట్లు చేస్తున్నాం. లాంగ్ టరం, షార్ట్ టరం లోన్స్ ఎక్కువగా వారికి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాం. లాంగ్ టరం లోన్స్ 50 కోట్లకు పైగాను షార్ట్ టరం లోన్స్ 25 కోట్లకు పైగా వారికిచ్చే ఏర్పాటు చేస్తున్నాం. ఐతే ఈ రుణాలు మంజూరు చేసేటప్పుడు రైతాంగానికి అందుబాటులో ఉండేట్లు సకాలంలో వ్యవసాయానికి ఉపయోగ పడేట్లు చేయడం చాలా ముఖ్యమైన విషయం. రుణాలు ఇచ్చామని మాత్రమే కాకుండా సకాలంలో అందేట్లు చేసిన నాడే పరిపూర్ణమైన ప్రయోజనం కలుగుతుంది. రైతు రుణం తీసుకుని-రుణ భారం మోయడమే అవుతుంది కాని దానిని సక్రమంగా వినియోగించుకునే అవకాశం లేదు. రైతులకు రుణాలు సకాలంలో యిచ్చే ఏర్పాట్లు చేయాలని మనవిచేస్తున్నాను. మనం తీసుకువచ్చిన మారుటోరియం ద్వారా రైతుకు లభించే పరపతి లేకుండా చేసిన వారం ఐనాము. కనుక ఇనిస్టి ట్యూషనల్ ఫైనాన్సింగ్ సహకార బ్యాంకుల ద్వారాను యితర బ్యాంకుల ద్వారాను యింకా ఎక్కువ మొత్తం లభ్యమయేట్లు చేయవలసిన అవసరం ఉంది కనుక కోఆపరేటివ్ బ్యాంకు రిజర్వు బ్యాంకు నుంచి అనుమతి పొంది యింకా ఎక్కువ రైతులకు యిచ్చే ప్రయత్నం చేయాలి. షార్ట్ టరం లోన్స్‌లో క్రాప్ లోన్స్ కూడా యిచ్చే ఏర్పాటు చేయాలి. చెరుకు పంటకు ఇచ్చే క్రాప్ లోన్స్ మాదిరిగానే ధాన్యానికి సిద్ధంగా ఉన్న యితర పంటలకు క్రాప్ లోన్స్ యిచ్చే ఏర్పాటు చేసినప్పుడే వ్యవసాయానికి తరుణంలో రుణం లభ్యమై వ్యవసాయం చేసుకుని పంట వచ్చినప్పుడు తీర్చే అవకాశం కలుగుతుంది. కనుక దీనిని గురించి ఎక్కువ శ్రద్ధ తీసుకుని షార్ట్ టరం లోన్స్ పంటలకు యిచ్చే అవకాశం కలుగ చేయాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను. డెయిరీ డెవలప్ మెంటు కార్పొరేషను విషయం : ఒక సంవత్సరం పండి, ఒక సంవత్సరం పండక, వ్యవసాయదారునికి వచ్చేది కొద్ది మొత్తం అనేది తెలిసిన విషయమే. అతనికి ఆర్థికంగా వసులుబాటు ఉండాలవేది, స్మాల్ మార్జినల్ ఫార్మర్స్‌కు పాడి పశువులు, కోళ్ళు, పందులు యిటువంటి వాటిని పెంచడం వల్ల వచ్చే ఆదాయం ద్వారా చాలా అవకాశం ఉంది. డయరీ డెవలప్‌మెంటుకు సంబంధించి బలహీన వర్గాలకు యిస్తున్న రుణాలకు అభినందనలు. డయరీ డెవలప్‌మెంటు మంచి ఫలితాలనే ఇస్తున్నది కాని దీనికి సరైన గిట్టుబాటు ఐన ధర రైతుకు ఇచ్చిననాడే అతడు ఉత్సాహంతో ఎక్కువ చేయడానికి వీలుంటుంది. కృష్ణా జిల్లా విషయం చెప్పాలంటే లోగడ డెయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషను వారు కాలహరణం చేసి ధరను పెంచి వుండువల్ల అక్కడ ఉండే మంచి పశువులను ధారు అమ్మివేయడం, మద్రాసు వారు కొనుక్కోవడం జరుగుతోంది. దీనివల్ల పాల ఉత్పత్తి తగ్గిపోవడమే కాకుండా మేలు జాతి పాల పశువులను మనం కొల్పోతున్నామని గమనించవలసి ఉంటుంది. మన పాల ఉత్పత్తికి అవుతున్న లెక్కలు వేసుకుని గిట్టుబాటు ధర ఫ్లస్ సీజను, అది కాని మరొక సీజను అని లేకుండా రెండు రకాల ధరలు లేకుండా రైతుకు ఉత్సాహకరంగా వుండే ధర ఇచ్చినప్పుడు ఉత్పత్తి చాలా పెరుగుతుంది. రైతుకు ఉపయోగపడుతుంది. ఇదే విధంగా కోళ్ళ పరిశ్రమ. కోళ్ళ విషయంలో సమస్యను వెలిబుచ్చారు కాని గ్రామీణ ప్రాంతాలకు పోయి

చూస్తే ప్రతి చోట కోళ్ళ పెంపకం ఎంతగా అభివృద్ధి చెందినదో తెలుస్తుంది. విజయవాడ పాల ప్రాజెక్టు గురించి చెప్పాలంటే వారు చాలా చక్కగా నడుపుతున్నారు. అక్కడ ఉండే ఉద్యోగులు శ్రద్ధ తీసుకుని పల్లెలకు వచ్చి చూసి రైతులకు ప్రోత్సాహం కలుగచేస్తూ ధరలు ఇస్తున్నారు కనుక వారికి ధన్యవాదాలు అర్పిస్తున్నాను. యితర డిమాండ్లపై మాట్లాడే అవకాశం లేనందువ ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. బసప్ప :—అధ్యక్షా, ఈ నాడు ప్రభుత్వం ప్రతిపాదించిన వద్దులన్నిటిని నేను ఆమోదిస్తూ సహకార రంగానికి సంబంధించి ప్రభుత్వం చాలా తీవ్రంగా ముందంజ వేసి సామాన్య ప్రజానీకానికి ఎక్కువ ప్రయోజనాలు కల్పించే విధంగా అప్పులు వగైరాలు ఇప్పించడానికి ఎంతో కృషి చేస్తున్నందుకు సంతోషిస్తున్నాను. ఈ సహకార సంఘాలలో ఎవరైనా కావాలంటే చేరడానికి అవకాశం కల్పించినందుకు అభినందిస్తూవున్నాను. క్రొత్తగా సహకార సంఘాలను స్థాపించాలంటే చాలా కష్టంగా ఉంటున్నది. చాకలి వారికి కాని నాయీ బ్రాహ్మణులకు కాని ఇతరంగా చిన్న వృత్తులు చేసుకునే వారికి సంఘాలు ఏర్పాటు చేయాలంటే త్వరగా రిజిస్టర్ చేయకుండా ఎన్నో ఇక్కట్ల పాలుచేసి వ్యయ ప్రయాసలకు లోను చేయడం పరిపాటిగా జరుగుతోంది. ఇది చాలా విచారించవలసిన విషయం. సులువుగా రిజిస్టర్ చేయడానికి ఉన్నతోద్యోగులు ప్రయత్నం చేస్తారని ఆశిస్తున్నాను. సంఘాలు ఎంతో అభివృద్ధి అవుతున్నాయి. పీటిలో కర్వషన్, బినామి లోన్స్ విపరీతంగా ఉంది. దీనిని ఆలోచన చేసినప్పుడు కొన్ని ప్రాంతాలలో మార్కెటింగ్ సంఘాలు మంచివా, ఇవి మంచివా అనేది చెప్పడం కష్టమైపోయింది. ఈ సంఘాలలో ఎన్ని సరిగా పనిచేస్తున్నాయనేది గమనించవలసి ఉంది. అనంతపురం జిల్లాలోని మార్కెటింగ్ సొసైటీలలో ఏది జాగున్నది అనేది చెప్పడం కష్టంగా ఉంది. బినామి లోన్స్ వల్ల కూడా చాలా దూరవస్థగా ఉంది. ఎంతమందికి కష్టాలు కలిగినప్పటికి ప్రభుత్వ ఉద్యోగులు గమనించి వాటిని స్టాప్ చేయడానికి ప్రయత్నం చేస్తారని మనవి చేస్తున్నాము. ప్రతి తాలూకాకు ఒక ఎల్ ఎమ్ బి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఉరవకొండ సబ్ తాలూకాలో ఒక ఎల్ ఎమ్ బి పెట్టాలని ముఖ్యమంత్రి గారే సెలవిచ్చారు. దీనిని రిజిస్టర్ చేయడానికి 20 వేల రూపాయలు బాంకులో కట్టినప్పటికి ఇంతవరకు రిజిస్టర్ కాలేదు. రిజర్వు బాంకు ఆ అంశాలు కల్పించిందనే సాకుతో వెనుకకు వేస్తున్నారు. సాధ్యమైనంతవరకు రిజిస్టర్ చేసి సామాన్య రైతులకు భూములు చేసుకోడానికి తగిన వాతావరణం కలుగచేస్తారని మనవి చేస్తున్నాను. పెద్ద ఎత్తులు సూపర్ బజార్లు ఏర్పాటు చేస్తున్నారు. కాని 1-00 p.m.
వాంట్లో ఎక్కువగా స్టాఫ్‌ని పెట్టి ఖర్చులు ఎక్కువ చేసి బజారుతో కంటే ఎక్కువ రేట్లు వేడుతున్నారు. అందుచేత వాటి వైన ఎవరికి వ్యామోహం గాని ప్రేమ గాని లేకుండా పోతోంది. దానినిక్రమమైన విధానంలో ఎక్కువ ఖర్చులు లేకుండా చేయడానికి ప్రయత్నం చేస్తే బాగుంటుంది. సామాన్య ప్రజానీకానికి ముఖ్యంగా బలహీన వర్గాలకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం 20 సూత్రాల అరిక వణాళిక ద్వారా చెబుతూ ఉంది. అది వేద్ద ఎత్తున మాత్రం జరగడంలేదు.

ఉరవకొండలో శ్రీరామ పాల సొసైటి ఒకటి ఉంది. అది సుమారు 4,5 సంవత్సరాలనుండి పని చేయకుండా ఉంది. రికార్డులు కూడా ఎక్కడ లేకుండా చేసి క్లర్కు చేతిలో ఉంది. దానికి ఒక పాలక వర్గంలేదు. ఇది చాలా శోచనీయ మైన విషయం. ఇది ప్రభుత్వం దృష్టికి ఎంత పెద్ద ఎత్తున తీసుకువచ్చినా దానిమీద చర్య ఏమీ తీసుకోలేదు. కనీసం దానికి పాలకవర్గాన్ని అయినా వేయకపోవడం చాల హాస్యాస్పదంగా ఉంది. దానికి ఏదైనా ప్రయత్నం చేయాలి.

వ్యవసాయమంత్రిగారు చాలా శ్రద్ధగా ఎంతో యోగ్యతగా ప్రవర్తిస్తున్నందుకు మనం గర్వించాలి. మెట్ట ప్రాంతాలలో ముఖ్యంగా మా ప్రాంతాలలో వల్ల రేగడి భూములలో వ్రత్తి, ధనియాలు శనగ కాయ విస్తారంగా పండుతాయి. ఈ ప్రాంతంలో ప్రతి విత్తనాలు సరిగా లేక పోవడం వల్ల రోగాలు విశేషంగా రావడం మూలాన్ని ప్రత్తి వేయడమే మానుకున్నారు. కాబట్టి మంచి విత్తనాలు సప్లయి చేసి ఎక్కువ పంట పండించేటట్లుగా చేసే దానికి ప్రయత్నం చేయాలి. కొర్ర, సజ్జ, వేరుశనగ, ధనియాలకు పరిపాటిగా రోగాలు వస్తూ ఉండాయి. ఏ రోగం వచ్చింది, దానిని ఎట్లా నివారణ చేయాలి అనేది అక్కడ ఉండే ప్రభుత్వో ద్యోగులకు అర్థం కాకుండా ఉంది. వారు సరిగా అందుబాటులో కూడా ఉండరు. వారు చూసిన తరువాతకూడా పంటలకు సరి అయిన రక్షణ కల్పించే దానికి వారు మనస్ఫూర్తిగా ప్రయత్నం చేయరు. ఎరువుల రేట్లు చాలా ఎక్కువగా ఉన్నాయి. రైతులకు చాలా బాధగా ఉంది. ప్రభుత్వం ఈ రేట్లను 80.40 పర్సంటు తగ్గించాలి. రాయలసీమలో అనంతపురం జిల్లా కొంత కాలానికి ఎడారి అయిపోతుందని శాస్త్రజ్ఞులు చెబుతూ ఉన్నారు. అక్కడ వర్ష పాతం తక్కువగా ఉండడానికి కారణం అక్కడ అడవులు లేకుండా ఉండడం ఒక్కటే. అడవులు పెంచకుండా పోవడమే కాకుండా అక్కడ ఉన్న అడవులను ఎక్కువగా దొంగతనంగా నరికి వేయడం జరుగుతోంది. కాబట్టి వెనుక బడిన ప్రాంతాలలో అడవులను పెంచేదానికి ఒక సరి అయిన పథకం వేయాలి.

శ్రీ పి. కిషన్ రావు (చేవెళ్ళ) :—అధ్యక్షా, వ్యవసాయ శాఖ పశు గణాభివృద్ధి శాఖ చాలా అభివృద్ధి సాధించాయి. ఉత్పత్తి పెరగడం వల్ల ఈ వాడు ధరలు అమలులోనికి వచ్చినవి. గత సంవత్సరంలో డయిరీ కార్పొరేషను ఉత్పత్తి అయిన పాలు స్వీకరించేది కాదు. ఇప్పుడు పౌడరు ఫ్యాక్టరీ రావడం వల్ల ఉత్పత్తి అయిన పాలు అన్ని వారు స్వీకరిస్తున్నారు. ఇది ఒక శుభ సూచకం. అయిన ఉత్పత్తికి మార్కెటింగు చాలా అవసరం. మార్కెటింగు శాఖ చాల అభివృద్ధి చెందవలసి ఉంది. మార్కెటింగు శాఖవాళ్ళు జి.ఓ.నం. 1098 డేటెడ్ 29-10-1975 ద్వారా 25 సెక్షన్ క్రింద వెజిటబుల్ మరియూ ఫ్రూట్ రిలేలర్స్ ఎగ్జంప్షన్ ఇచ్చింది. దాని మూలంగా సుమారు 6 లక్షలు రూపాయలు మార్కెట్ కమిటీకి నష్టం అవుతోంది. హైదరాబాదు చట్ట ప్రకారం మార్కెట్ ఫీజు సరుకు అమ్మే రైతు ఇవ్వాలి. కాని ఇప్పుడు కొత్త చట్టం ప్రకారం కొనే వాడు ఇవ్వాలి. వాడు ఇవ్వనందువలన మార్కెట్ కమిటీకి నష్టం వస్తుంది. మార్కెట్ కమిటీ చేయదలచుకున్న అభివృద్ధికి

అటంకం కలుగుతుంది. వెజిటబుల్, ఫ్రూట్‌కి మార్కెట్ ఏర్పు వర్తింప చేయ కూడదు అనే ఉద్దేశం ఉన్నట్లు మేము రూమర్సు వింటున్నాము. ఇదే జరిగి నట్లయితే రైతుకు చాలా నష్టం జరుగుతూంది కనుక ప్రభుత్వం ఈ జి. ఓ. ను ఉపసంహరించుకోవాలి. 1960లో నేను మార్కెట్ కమిటీ మెంబరుగా ఉన్నప్పుడు సబ్జీమండీని ఎక్వైర్ చేయాలని రిజల్యూషన్ పాస్ చేశాము. కాని అది అమలు జరగలేదు. ఆ మండీలో ఒక ప్రైవేటు వ్యక్తి చట్టానికి వ్యతిరేకంగా థైబాడ్‌జరీ కార్డు పార్కింగు అనే దానికి వసూలు చేస్తున్నారు. ఇంతకు పూర్వం నేను ప్రభుత్వం దృష్టికి తెచ్చినప్పుడు ఎస్యూరెన్సు యిచ్చారు. గాని దాని విషయంలో ఏమీ చర్య తీసుకోలేదు. వెంటనే దీనిని ఆపించమని కోరుతున్నాను. బవాదూర్ పుర్ సమీపంలో 3 సంవత్సరాల క్రితం 22 ఎకరాల స్థలం ఎక్వైర్ చేశారు. కాని దానిని పొజెషన్‌లోనికి తీసుకోలేదు. వెంటనే తీసుకోవాలని కోరుతున్నాను. మామిడిపళ్ళు అమ్మేవాళ్ళు స్ట్రీట్స్‌లో వ్యాపారం చేస్తున్నారు. దానిని అరికట్టడానికి మవాబుల్ మేన్షన్స్ తీసుకుంటా మని అన్నారు. దాని విషయంలో వెంటనే చర్య తీసుకోవాలి.

ఆగ్రో ఇండస్ట్రిస్ కార్పొరేషన్ వాళ్ళు లాభసాటిగా లేవని కొన్ని ట్రాక్టర్లు, బుల్‌డోజర్లు అమ్మారు. అట్లా కాకుండా ప్రతిజిల్లాకు పోగ్రెసివ్ రైతుల సలహా సంఘాలు ఏర్పాటు చేసి ఆ సంఘాల సలహాల ప్రకారం జిల్లా ఆగ్రో యిండస్ట్రిస్ ఖాళించి రైతులకు సహకరించాలి. పీవ్ బ్రీడింగులో చాల శ్రద్ధ అవసరం అని మవవిచేస్తున్నాము.

సహకార సంఘాల విషయం మరల స్మరించవలసిన అవసరం వుంది. **No other instrument is as potential. powerful and strong to have the social purpose as co-operative movements which helps people who help themselves.** సహకార ఉద్యమానికి గట్టి పునాదులు వేశామని చెప్పడం సంతోషంగా వుంది. 1974-75 లో షార్ట్ టరమ్ లోన్సు, లాంగ్ టరమ్ లోన్స్ 76 కోట్లవరకు పెంచుకొన్నాము. చిన్నకారు రైతులకు 75 శాతము వరకు లోన్స్ ఇస్తున్నందుకు ప్రభుత్వానిని అభినందించవలసివుంటుంది. కలెక్షన్స్ చురుకుగా జరుగుతున్నవి. డెయిరీ, పీవ్ బ్రీడింగ్, పిసి-కల్చర్, పౌల్ట్రీ, అండ్ పిగ్గరీకి బుచాలను యిస్తున్నారు. 20 పాయింటు ప్రోగ్రామ్ క్రింద లాండ్ డెవలప్‌మెంటు బ్యాంక్స్ ట్రయిబల్ ఏరియాలో తెరిచారు. దానివల్ల వెనుక పడిన గిరిజనప్రాంతాలకు మేలు చేసినవారమవుతాము. పీకర్ సెక్షన్స్‌కి 9,886 రిక్షాలు యిచ్చినట్లు తెలుస్తున్నది. మార్కెటులో రూ. 700 లు వుండే రిక్షా ఖరీదు 450 రూపాయలకు తగ్గింది. పీకర్ సెక్షన్స్‌కి రిక్షాలు సప్లయి చేయడమే ఈ తగ్గుదలకు కారణము. వయబుల్ యూనిట్స్‌గా కోఆపరేటివ్ సొసైటీలను రీఆర్గనైజ్ చేసేదానికి, సెక్రిటరిస్‌ని అపాయింట్ చేయడము ద్వారాను ఎంప్లాయిమెంటు పొటెన్షియల్‌ని అభివృద్ధి చేసుకొంటున్నాము. కోఆపరేటివ్ బ్యాంక్స్ అన్నీ ఒకే యూనిట్‌గా ఉండాలని మొన్న శ్రీకృష్ణ గారు ఒక తీర్మానమునుకూడా పెట్టారు. మంత్రిగారు యిచ్చిన అస్యూరెన్స్ మీదట వారు ఉపసంహరించుకోవడం కూడా జరిగింది. వెంట్రిల్ లాండ్

డెవలప్‌మెంట్ బ్యాంక్స్ పరిధి తాలూకాలోను ఏర్పాటు అవుతున్నవి ఆర్గనైజ్డ్‌గా నడుస్తున్నవి. కోఆపరేటివ్ ఎపెక్స్ సొసైటీల బ్రాంచీలు 200 పెట్టారు. ఈ సంవత్సరం 60 బ్రాంచీలు పెట్టినట్లు తెలుస్తున్నది. తాలూకా లెవెల్‌లో ఈ సహకార సంఘాలను రెండు భాగాలు చేసి లోన్స్ యిప్పించవలసిన అవసరం వుంది. సూపర్ బజారులు పెట్టినచోట కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలకు సూపర్ బజారు ఫంక్షన్స్ యిచ్చి కన్‌స్యూమర్ గుడ్స్‌ని డిస్ట్రిబ్యూట్ చేయించాల్సిన అవసరం వుంది. గ్రౌండ్ వాటర్ ఎక్స్‌ప్లాయిటేషను విషయములో ఎక్కువ శ్రద్ధ తీసుకొనవలసిన అవసరము వుంది. ఫ్రూట్ అండ్ విజిటబుల్స్‌కి ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తే ఫ్రూట్స్, వెజిటబుల్స్ ఉత్పత్తికి ఎక్కువ కృషి చేయవచ్చు. మార్కెట్ డెవలప్‌మెంటుకి అవకాశము యిచ్చిన హామవుతాము.

శ్రీ సిహెచ్. వరకురామనాయుడు :— అధ్యక్షా, అన్నిటి కంటే చిన్న డిమాండు మార్కెటింగు డిమాండు 88 లక్షలతో కూడిన ఈ డిమాండు చిన్నది అయినా చాలా ముఖ్యమైనది.

"In the developing economy of the State, chiefly dependant on Agriculture, and with the ushering in of green revolution to maximise production under package of improved technological innovations, 'Marketing' which is a part and parcel of the production process, has a vital role to play. In consequence, problems of agricultural marketing are assuming greater importance year after year. The marketing system requires to be reorganised and re-oriented so as to subserve to the needs of the planned economy, improving the prosperity of the agriculturists in general".

ఆశయము చాలా ఉన్నతముగా వుంది. మొత్తము 88 లక్షలతో సరిపుచ్చుతూ వున్నారంటే వ్యవసాయ దినుసులకి విలువలు రావడానికి కారణమైన చానిని ఎంత చిన్నచూపు చూస్తున్నారో కన్పిస్తున్నది. వ్యవసాయదారుడు సంవత్సరం పొడుగునా శ్రమపడి పండించిన పంట మార్కెటుకు వచ్చేటప్పటికి మధ్యనవున్న దళారులు దోచుకుతింటున్నారు. ఉదాహరణకు మా గ్రామము ప్రక్కన నర్సాపురిలో కూరగాయలు పండిస్తారు. ఆడవారు తట్టలతో పెట్టుకొని మార్కెటుకు పట్టుకువస్తారు. న్యాయవాద వృత్తిని వదిలి నేను కూడ వ్యవసాయంలో తిరుగుతున్నాను కనుక ఈ పరిస్థితులన్ని నాకు కూడా బాగా తెలుసు. తట్ట కూరగాయలు పట్టుకువచ్చేసరికి 8 రూ. ల కూరగాయలు అర్ధరూపాయికి ఇస్తారా అంటారు. ఊరు అరతాతిరిగి ఆఖరుకి యిచ్చి వెళ్ళిపోతారు. అది 6 కిలోలు వుంటాయి. వారు మరల మనకు కిలో రూపాయకు అమ్ముతారు. మార్కెటిరగ్ సదుపాయాలు లేకపోవుటవల్ల మధ్య దళారులు బాగుపడి అటు ప్రొడ్యూసర్ ఇటుకన్‌స్యూమర్ లాభపడటములేదు. కమర్షియల్ క్రాప్స్ టుబాకో, కాటన్, చిల్లీస్ వున్నాయి. అవి గుంటూరు జిల్లాలో పండుతాయి. అటాగే మా ఏరియాలో జూట్ బాగావుంది

(Mr. Speaker in the chair)

ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తులు యిచ్చాము. వారు శ్రీకాకుళం వచ్చినప్పుడు 80 మంది డెప్యూటేషన్‌గా వచ్చాము. మార్కెటింగ్ మినిస్టరుగారిని చూశాము. 5 లక్షల బేల్స్ జూట్‌ని పండిస్తాము. ఫారిన్ ఎక్స్‌చేంజి తీసుకు వచ్చే కమాడిటీ ఇది. భారత దేశము మొత్తముమీద చూసినపుడు పదవవంతు జూట్ పంట శ్రీకాకుళంజిల్లాలోనే పండుతుంది. ఇదివరకు 10 లక్షల బేల్స్ పండేపంట ఇప్పుడు 5 లక్షల బేల్స్‌కి తగ్గిపోయింది. అంటే క్రమకు తగ్గ విలువ రావడం లేదనేది స్పష్టమవుతున్నది. ఇందులో రెండు పాయింట్స్ వున్నాయి. కష్టానికి తగిన ధర రాకపోవడం ఒకటి. మార్కెట్‌కి వెళ్లెటప్పటికి అనేక రకాల యిబ్బందులను ఎదుర్కొనవలసివస్తున్నది. దళారులు చేసే 25 రకాల వివరాలను కూడా మా మెమోరాండములో వివరించి వున్నాము. వాటన్నింటిగూర్చి వ్యవసాయ మంత్రిగారికి తెలియకపోవచ్చును. మేము ముఖ్యమంత్రిగారిని, మార్కెటింగ్ మంత్రిగారినే కలిశాము. 5 లక్షల బేల్స్ విలువ 10 కోట్లు రూపాయలు. ఈ సరుకు అంతా మా జిల్లాలో వున్న 100 వ్యాపారుల చేతులు దాటి వెళ్లడానికి వీలులేదు. ఈ 10 కోట్లు రూపాయల విలుగల పంటను ఈ 100 మంది వ్యాపారులు వారి చేతుతో పెట్టుకొంటారు. రైతులకు వచ్చేది 3 కోట్ల కంటె ఎక్కువ వుండదు. బేళ్లను తీసుకువెడితే అక్కడ ఏజెంటు వుంటాడు. అతను 1-20 p.m
ఏజెంటు అని మార్కెటింగ్ కమిటి వద్ద రిజిష్టరు చేసుకుంటాడు కాని చేసేది దళారి వని. మూడు రూపాయలకు సరుకుకొని పది రూపాయలకు అమ్ముతాడు. కట్టవలసిన పెష్కులు ఏగవేస్తాడు సరుకుకు గ్రేడ్ చెప్పడు. రసీదు ఇవ్వడు. ముందు సరుకు తీసుకుని గ్రేడ్ తరువాత చూద్దాము అని వెయ్యి రూపాయల సరుకు తెస్తే 200 రూపాయలు ఇచ్చి మిగిలిన డబ్బుకు తరువాత రమ్మంటాడు. కనుక గ్రేడింగ్ ఇన్స్‌పెక్టర్స్ ప్రతి మార్కెటింగ్ యార్డుకు ఎట్టాచ్ అయి వుండాలి. కష్టపడి పండించే పంటకు విలువ రాకుండాపోతున్నది. హైఈల్డ్ వెరైటీస్‌కు చొక్కారావుగారి ధర్మమా అని ఎరువులు అందుతున్నాయి. కాని వాటిని వారు కొనలేకపోతున్నారు. పండించిన పంట అమ్ముడు అయ్యేలోపుగానే దోపిడి జరిగిపోతున్నది. కనుక మార్కెటింగ్ యార్డ్సు అభివృద్ధికావాలి. 12 మార్కెటింగ్ కమిటీస్ వున్నాయి. ప్రతి తాలూకాకు మార్కెటింగ్ కమిటి ఏర్పాటు చేయాలి. 378 రెగ్యులేటెడ్ మార్కెట్స్ వున్నట్లు మంత్రిగారు చెప్పారు. ప్రతి రెగ్యులేటెడ్ మార్కెటుకు ఒక మార్కెటింగ్ కమిటి వుండాలి.

జ్యూట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వుంది. అక్కడ మార్కెటు ధర కంటే తక్కువ రేటు వుంది. రైతుకు గిట్టుబాటు ధర వచ్చేట్లుగా అంతా చూడవలసివుంది. మార్కెటింగ్ యార్డ్సులో గ్రేడింగ్ ఇన్స్‌పెక్టర్లతోపాటు వెయ్యింగ్ ఆఫీసర్స్‌ను కూడా వేయడం చాలా అవసరం. ప్రతి బేలుకు 3 కిలోల తక్కువ వుందని చెప్పి 14 రూపాయలు తక్కువ ఇస్తాడు. ధర్మమని, సాదరని 14 తీసుకుంటాడు. ఇలా బేలుకు 30,40 రూపాయల నష్టం వస్తున్నది. ఇలా రైతు చాలా నష్టపడుతున్నాడు. ఇదేవిధంగా ఇతర క్రాప్స్‌కు సంబంధించి

కూడా జరుగుతున్నది కనుక మార్కెటింగ్ కార్యక్రమాలకు తగినంత ప్రాధాన్యత ఇచ్చి ఒకటవ పేరాలో చెప్పిన ప్రాముఖ్యతను గుర్తించి వాటికి ప్రాక్టికల్ షేప్ ఇవ్వాలని కోరుతున్నాను. మార్కెటింగ్ మినిష్టరుగారు శ్రద్ద తీసుకుంటున్నారుకాని అగ్రికల్చరల్ మినిస్టరుగారు ఏమి శ్రద్దతీసుకుంటున్నారో తెలియదు, శ్రద్ద తీసుకున్నా మార్కెటింగ్ మినిస్టరుగారు డబ్బు లేకపోతే ఏమి చేయగలరు? వేదవాడు వేదవాడే, వేదవాడికి కోపం వచ్చినా ఏమి చేయగలడు ?

అధ్యక్షా, ఇక కోపరేషన్ విషయం వుంది. ఇది అన్ ఈల్డింగ్ ఫీడ్ అయింది. భరించటానికి వీలు లేనంతగా పెరిగిపోయింది. దానిని కంట్రోలు చేయడానికి ఒక మనిషి శక్తి చాలదు. ఎప్పుడు లక్ష్మా రెడ్డి గారి దగ్గరకు వెళ్ళినా వారికి ఋణం తీరిక వుండదు. ఎన్నోరకాల సొసైటీలు వున్నాయి. షార్టుటరమ్ క్రెడిట్ సొసైటీలు, లాంగ్‌టరమ్ క్రెడిట్ సొసైటీలు,మార్కెటింగ్ ఫెడరేషన్, సూపర్ బజార్స్, మినిబజార్స్, స్టేట్ కోపరేటివ్ ఫెడరేషన్, పికర్ సెక్షన్స్ సొసైటిస్, ఫారెస్ట్ కోఆపరేటివ్ సొసైటిస్ అగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటిస్, లేబర్ కంట్రాక్టు కోపరేటివ్ సొసైటిస్ ఎన్నో వున్నాయి. మంచి ప్రిన్సిపుల్స్ వున్నా అన్నిటిలో అమలు చేయడం ఎలా సాధ్యం ? డెమోక్రసిలో కోపరేటివ్ ప్రిన్సిపుల్ అనేది మానవ నాగరికత, అది అవసరమైనదే. కాని దానిని పటిష్టంగా నడపాలి. వీటిలో మిస్ఎప్రొప్రియేషన్స్ జరుగుతూ వుంటాయి. తప్పదు, తెనెపట్టుకు ఈగ వాలకూడదు అంటే అది ఎలా సాధ్యం ? తప్పక వాలుతుంది. అందువల్ల ఈ డిపార్టుమెంట్ స్ట్రక్చర్ రీఅర్గనైజ్ చేయాలి. అక్కడా ఇక్కడా లోపం వున్నది అని చెప్పడంకంటే అసలు యాక్టే లోపభూయిష్టంగా వుందని చెప్పవలసినదివుంది. ఆ విషయం స్పీకరుగారికి కూడా తెలుసు, సెలక్టు కమిటిలో మేమంతా వున్న వారమే. సెక్షన్ 69 వుంది. దాని అర్థం ఏమిటో ఇప్పటికీ నాకు తెలియడం లేదు. నేను పదిమంది వకీళ్ళను వాదిస్తున్నాను. సెక్షనే 61,62,69 మాకు అర్థం కావడం లేదు. రిఫరెన్స్ ఆఫ్ డిస్‌ప్యూట్స్ ఫర్ ఆర్బిట్రేషన్ కూడా అదేవిధంగా వుంది. అందువల్ల అటువంటి యాక్టును రివైజ్ చేయాలి, దానికి ఒక కమిటి వేయాలి. ఆ కమిటీలో అఫిషియల్స్, నాన్ ఆఫీషియల్స్ వుండాలి. ఒక ఆఫిషియల్సే అయితే ఎంతసేపు వన్ సైడెడ్‌గా పోతుంది, డిక్టోటోరియల్‌గా పోతుంది, దానికి డెమొక్రటిక్ సెటప్ కావాలి, అందుకని ఎంక్వైరు సెటప్ రివైజ్ కావాలి.....

·30 p.m.· Mr. Speaker :—Now we wil take up discussion arising out o short notice question.

HALF-AN-HOUR DISCUSSION

ARISING OUT OF S.N. Q. No,7732-T REGARDING MISAPPROPRIATION FUNDS IN ANDHRA PRADESH PALMGUR CO-OPERATIVE FEDERATION, NIDADAVOLU

(శ్రీ) వంకా సత్యనారాయణ :—అధ్యక్షా. ఇది చాలా ముఖ్యమైనది. ముఖ్యంగా ముఖ్యమంత్రిగారు, కోఆపరేటివ్ మంత్రిగారు, యిండస్ట్రీస్ మంత్రిగారు కోఆరేటివ్ డిపార్టుమెంటు అధినేతలు యిక్కడ వున్నారు కాబట్టి నేను చెప్పబోయేది ఒక స్పెసిమెన్ కాపీగా తీసుకుంటే డబ్బు ఎలా దుర్వినియోగం అవుతుందో ఒకసారి థాట్ యివ్వాలని కోరుతున్నాను, ఆంధ్రప్రదేశ్ స్టేటు పామ్‌గర్ కోఆపరేటివ్ ఫెడరేషన్ అని నిడుదవోలులో ఒకటి వుంది. దానికి 30 లక్షల రూపాయల లోను యిచ్చారు, 15 లక్షలు సబ్సిడీ యిచ్చారు, ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డువారు. ఈ మధ్యన క్వశ్చన్ వేసిన తర్వాత డిపార్టుమెంటు చేత యింటర్నల్ అడిటు చేయించారు, ఇప్పుడు కేవలం 6 లక్షల విలువ అయిన ఆస్తి మాత్రం మిగిలింది ఆది కూడా అంచనా, పాత లారీలు, వ్యాన్, పాడైపోయిన మిషనరీ అన్ని కలుపుతే టోటల్ ఆరు లక్షలు వుతుంది. యిక వారు యిచ్చిన అప్పులుగాని, సొసైటీస్ వద్ద డబ్బు గాని ఆస్తి గాని వ్యాపారం గాని నిల్. 40 లక్షలు యిచ్చిన తరువాత వీరు అప్పుడో 60 వేలు యిప్పుడో 70 వేలు, యిట్లా యింటరెస్టుకు కూడా సరిపోకుండా 15 లక్షలు కట్టారు. ఎక్కడ పోయినవి 24 లక్షలు. ఎక్కడ వుందో ఎలా వుందో బ్రహ్మదేవుడికి కూడా తెలియకుండా వుంది. కాని మొన్న మంత్రిగారు సమాధానం చెబుతూ 18 వేల రూపాయలు ఒక ఎకౌంటెంటు మిస్ అప్రోప్రియేటు చేశాడని తేలుస్తోందని చెప్పారు, అక్కడ ఒక సెక్రటరీ వున్నాడు. మంగళగిరి నరసింహాస్వామిని మించినాడు, ఆ పానకాల స్వామి సగం త్రాగుతాడు, యీయన మాత్రం పూర్తిగా త్రాగాడు. డబ్బు ఎప్పటి కప్పుడు తీసుకోవలసింది సెక్రటరీ. ఎకౌంటెంటు వద్ద డబ్బు వుండడానికి వీలు లేదు, బ్యాంకులో వుండాలి, ప్రతి రోజు యీవినింగు సెక్రటరీ సంతకం పెట్టాలి. అలాగే పెట్టాడు, కాని ఒక రోజు. పాపం ఎకౌంటెంటును పిలిపించి ఆయన భార్యను కూడా పిలిపించి గదిలో పెట్టి అతన్ని తన్ని 18 వేలు మిస్ప్రాప్రియేట్ చేసినట్లు వ్రాయించుకున్నాడు. భార్య చేర ఎకరం వుంటే అది కూడా వ్రాయించుకున్నాడు. ఆ పూరుమన్ రిజిస్ట్రారుకు లెటరు వ్రాశాడు, డబ్బు దుర్వినియోగం అయింది ఎంక్వయిరీ చేయమంటే, దానికి సైము లేదని జిల్లా కలెక్టరు చేయాలని చెప్పారు. ఆయన జిల్లాకలెక్టరుకు వ్రాసుకుంటే, ఆఖరుకు డిసిఎటకు యిచ్చారు. యీ డిసిఎటకు యీ సొసైటీ సెక్రటరీకి బాదరాయని సంబంధంవుంది. ఆయన ఎంక్వయిరీ చేశాడు. యిప్పుడు యింటర్నల్ ఆడిట్‌లో 24 లక్షలు గాలికి ఎగిరిపోయినట్లు స్పష్టంగా తేలింది. ఇది బోర్డు డబ్బుగాని ఎవరి డబ్బు అయినా గాని ఎందుచేత డి ఆర్ గాని రిజిస్ట్రారుగాని 24 లక్షలు దుర్వినియోగం అయిందని తేలిన తరువాత యాక్షన్ తీసుకోలేదు ? డి ఐ ఆర్ వుంది, అటువంటివారిమీద యాక్షన్ తీసు

కోడానికి ప్రభుత్వానికి దమ్ములులేవా ? ఇది చాలా సీరియస్ విషయం. 13 వేలు ఎకాంటెట్స్ మిస్ ప్రొపోప్రియేట్ చేశాడని ఇక్కడ ఫోర్ మీద మినిష్టరుగారు చెప్పారంటే అక్కడ పశ్చిమగోదావరి, నిడదవోలు ప్రజానీకం అంతా ఆశ్చర్య పోతున్నారు. నేనుబాధ్యత కలిగిన సభ్యుడిగా చెబుతున్నాను. 13 వేలు కాదు. 24 లక్షలు తినివేయబడింది. దానిమీద ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది, యీ క్వశ్చను వచ్చిన తరువాత కూడా ఆఫీసర్లు అందరుకూడా, బాకీలు కలెక్టు చేయడానికి అని వాన్ కొన్నారు. దానిమీద తిరుగుతూ ప్రతి ఆఫీసరు టి. ఎ. డ్రా చేశాడు. వ్యాన్ పైన పెట్రోలు ఖర్చుపెడుతూ టి ఎ డ్రాచేశారు. లెక్కలు చూస్తే తెలుస్తుంది, యిక బెల్లం సప్లయి చేయడానికి అని రెండు లారీలు కొన్నారు. పనిలేకపోతే వాటిని బాడుగకు తిప్పుతున్నారు. దానికి 50 పర్సంటు ఎకాంటు ప్రవాహారు. రాష్ట్రము మొత్తము మీద చాలా పగడ్బంది అయిన లారీ ఎసోసియేషన్ నిడదవోలులో వుంది. ప్రతి లారీ ఎన్ని ట్రిప్స్ చేసింది, ఎంత బాడుగ చేసింది వారి వద్ద లెక్క వుంటుంది. లెక్కచూస్తే 60 పర్సంటు డిఫరెన్సు వస్తుంది, రెండువందల లారీలు ఏరోజు ఎంత సంపాదిస్తున్నది, ఎన్ని ట్రిప్స్ చేసింది డేట్స్‌తో సహా వారివద్ద వుంటుంది. ఒకసారి రిజిస్ట్రారుగారు పరిశీలన చేసే తెలుస్తుంది. ఇక అక్కడ ప్రెసిడెంట్ 47 వేల రూపాయలు అప్పు తీసుకొని తన సైమరీ సొసైటికి 20 వేలు జమకట్టాడు. యింకా 20 వేలు జమకట్టలేదు. ఆయన అధ్యక్షుడు కోఆపరేటివ్ రూల్సు ప్రకారం ఎవరైనా డీఫాల్టరు అయితే మళ్ళీ ఎలక్టుకాడు, కాని సొసైటీ పుట్టినప్పటినుండి ఆయనే ప్రెసిడెంటు ఇంకొకటి బుట్టాయగూడెం సైమరీ సొసైటీ పెడితే 40 వేలు అప్పుయిచ్చారు, హామీ వుండాలి, లీగల్ ఒపినియన్ తీసుకొని డబ్బుయివ్వాలి, అవి ఏమీ చేయలేదు. ఆ బుట్టాయగూడెం సొసైటీ ప్రైయిబల్ ఏరియాలో వుంది ఎకరానికి 15 వేలుచొప్పున మూడు ఎకరాలు హామీ యిచ్చారు. ఆ భూమి నెంబరు కరక్టు అవునోకాదో తెలియదు, అందలో కుంకుళ్ళు పండుతున్నాయి. అట్లా వుంది. అసలు 15 లక్షలు కట్టారంటే, ఆ 45 లక్షలకు వడ్డికికూడా చాలదు. మిగిలింది తిని వేశారు. ప్రభుత్వందృష్టికి వచ్చినప్పటికి కూడా ఏమి చర్య తీసుకోవడంలేదు. అక్కడి సెక్రటరీ లయన్. డిపార్టుమెంటులో మంచి యిన్‌ఫ్లుయెన్సు సంపాదించాడు, డిపార్టుమెంటల్ హెడ్స్ వచ్చినప్పుడు వెట్ పార్టిస్, డాన్సింగ్ పార్టిస్ ఏర్పాటు చేయడం జరుగుతుంది, యివ్వటికి యీ ప్రభుత్వం ఏమీచర్య తీసుకోలేదు, ఈ హవుస్‌లో ఎకాంటు అంతా తీసుకువచ్చి ముందు పెట్టినప్పటికి, యీ డిపార్టుమెంటు ఆయనను ఏమీ చేయలేదు, అంత యిన్‌ఫ్లుయెన్సు వుంది. ఆయన పేరు చెబితేనే పై నుండి క్రింది వరకు నమస్కారం చేయాలి. డిపార్టుమెంటల్ హెడ్స్ విశాఖపట్నం వెడుతూ వుంటే నిడుదవోలులో దిగుతారు, 24 గంటలు, 36 గంటలు వారు వుంటే, వారికి కావలసిన ఏర్పాట్లు యీయన చేస్తాడు. పబ్లిక్ ఫండ్సు 24 లక్షలు గుటకాయస్వాహా చేస్తే యింతవరకు, ప్రభుత్వ దృష్టికి వచ్చినప్పటికి, రిజిస్ట్రారు దృష్టికి వచ్చినప్పటికి, కలక్టరు దృష్టికి వచ్చినప్పటికి, ఏమి చర్య తీసుకోలేదు, ఆసొసైటీలో అనేక రకాల ఫిక్టిషియస్ థింగ్స్

జరిగినవి, ఒక వ్యాపారం ప్రారంభించడం, దానిలో లాస్ చూపించడం. ప్రతి సొసైటీకి అప్పు యిచ్చేప్పుడు బ్యాంకులో జమ కట్టాలి, కాని సెంట్రల్ సొసైటీ వారికి ప్రైమరీ సొసైటీస్ వారు పదివేలు అప్పు తీర్చినట్లుగా ప్రాశారు, తరువాత వారం రోజుల తర్వాత వారికి యిచ్చినట్లుగా ఎకౌంటు ప్రాశారు, ప్రైమరీ సొసైటీస్ కట్టిన డబ్బును బ్యాంకులో వేయలేదు, కాష్ బేలన్స్ చూస్తే కన బడదు, యిచ్చినట్లు పుచ్చుకున్నట్లు ప్రాసి వుంటుంది. ఈ రకంగా 24 లక్షలు దుర్వినియోగం చేసిన సొసైటీ మీద ప్రభుత్వం హవుస్ కమిటీని వేసి ఎంక్వయిరీ చేయిస్తుందా? సి. బి., సి. ఐ. డి. కి అప్పగిస్తే వారు ఏమౌతారో, వారు వెళ్ళినా ఆయన దగ్గర నుండి బయట పడరు. ఖాదీ బోర్డు డబ్బు యించుమించు అన్నిచోట్ల యిలాగే వుంటుంది, దీనిని ఎంజ్జాంపులరీ కేసుగా తీసుకొని తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. ఇప్పుడు మొత్తం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ఆ సెక్రటరీని ఆ వూరునుండి ఎవరు కదపలేరు, యిక్కడ హవుస్‌లోడిస్కస్ చేస్తే దానికి రెమిడీ కనిపెడుతాడు. పబ్లిక్ ఫండ్సును దుర్వినియోగం చేశాడు, ఆ లయన్. సెక్రటరీ రామూర్తి గారిని నిడుదవోలు నుండి పంపిస్తేగాని లాభం లేదు. లయన్ గ్రామాలలో వుండడానికి లేదు, అడవుల్లో వుండాలి, ప్రభుత్వం చేతిలో ఆయుధాలు వున్నవి, యింత కంటే కరప్టు మనిషి లేడు, యింత పబ్లిక్‌గా ఎవరు చేయలేదు. దొంగ ఎకౌంటు, లారీలను పట్టుకుంటే ఎంత సంపాదించాడో తెలుస్తుంది, ఇంత చేసినప్పుడు మీసా ఏమి అయింది? జైలు ఏమి అయింది? ఎమర్జన్సీ ఏమి అయింది? అన్ని ఆలోచించి తగిన చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని, మంత్రివర్గాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ. హనుమంతరావు :—అధ్యక్షా, వంకా సత్యనారాయణగారు చెప్పిన సొసైటీ నా నియోజకవర్గములో ఉంది. నేను పట్టించుకోకపోవడం వల్ల నాది కూడా బాధ్యత అని ఫీల్ అవుతున్నాను. ముఖ్యంగా రెండు లారీలను 1962 లో కొన్నారు, ప్రతి సంవత్సరం లాస్ చూపిస్తున్నారు, ఒకటి రెండు సంవత్సరాలు లాస్ వచ్చినా మూడవ సంవత్సరం అయినా లాభం రావాలి. ప్రతి సంవత్సరం లాస్ వస్తుంటే ఎంత కాలం వాటిని నడిపించాలో ప్రభుత్వం ఆలోచించాలి. వారికి బిజినెస్ లేదు, కిరాయ మీద తిప్పుతున్నారు. ఖాటి బెల్లం పీచు వ్యాపారం చేస్తుందని ఖాదీ బోర్డు వారు డబ్బు యిచ్చారు. కల్లు నుండి తయారు చేసే జ్యూస్ పంచదార ఫ్యాక్టరీ పెట్టారు, అది త్రుప్పు పట్టి పోయింది, అది విప్పాలన్నా సాధ్యం కాదు, మనము అందరు మునిగిపోయేంత తుప్పు ఉంది, దానిని డిస్పోస్ చేయకుండా అలాగే వుంచారు, దానివల్ల ఎంతో లాస్ వచ్చింది. బొంబాయిలో యిలా కల్లు నుండి పంచదార తయారు చేసే ఫ్యాక్టరీలు ఉన్నవి, ఎంత రికవరీ వుందో చూడాలి. నిడదవోలు ఫ్యాక్టరీలో ఎంత రికవరీ వుందని, చూపించారు. పంచదార అమ్మిన రేట్సులో ఎంత తేడా చూపించారు, బయట వ్యాపారము చేసేవారితో కంపేరు చేస్తే ఒక కిలో ఖాటి పీచు రు. 1-10 పైసలు బయట వుంటే రు. 1-50 కొన్నట్లు ప్రాయడం జరిగింది, అమ్మిన రేటుకు ఆసలు సంబంధం లేదు. యిక 182 ప్రైమరీ సొసైటీస్ ఎఫ్లియేట్ చేసినట్లు, ప్రస్తుతం వంద వున్నట్లు, 82 లిక్విడేట్ అయినట్లు, యీ 24 లక్షలలో ఆ సొసైటీ మీద కొంత డబ్బు ఉన్నట్లు చెప్పడం జరుగుతుంది. డబ్బు చెల్లించక

పోయినా చెల్లించినట్లు వ్రాసుకుని, బ్యాంకులో వేయకుండా, తిరిగి యిచ్చినట్లుగా క్యాష్ బేలన్స్ లేకుండా చేసిన ఘటనలు వున్నవి. యిచ్చినట్లు, పుచ్చుకునట్లు వ్రాస్తూ ఆ సొసైటీ సంవత్సరాల కొలది బ్రతికిస్తున్నారు, ఒక పూర్ మెన్ కె. నాగభూషణం అనే అతను తప్పు చేశాడని, 18 వేల మిస్ఎప్రోప్రియేట్ చేశాడని, అతని భార్య తాలూకు ఆస్థిని వ్రాయించుకున్నారని మినిస్టరుగారు చెప్పారు. నేను యీ రోజే అక్కడ నుంచి వచ్చాను, అక్కడికి వెళ్ళి ఎంక్వయిరీ చేశాను, ఎకౌంటెంటు 18 వేల 500 తినేవరకు సెక్రటరీ వూరకనే కూర్చుంటాడా ? అసలు ఆ అకౌంటెంటును బలవంతంగా తీసుకువచ్చి అతని భార్యను కూడా తీసుకువచ్చి, నేను తప్పు చేశానని దౌర్జన్యంగా వ్రాయించుకున్నారు. యిలా చేశారని పిటిషను పెట్టుకుంటే రిజిస్ట్రారుగారు కలక్టరుకు వ్రాయడం ఆయన డి ఆర్ కు వ్రాయడం, ఆయన ఎంక్వయిరీ చేయించి 18 వేలు మిస్ఎప్రోప్రియేట్ అయినట్లు చెప్పడం జరిగింది. యింటర్నల్ ఆడిటు చేసినతరువాత 24 లక్షల లెక్క తెలియడం లేదు, దాని ప్రాపర్టీ అంతా లెక్క వేసినా ఆరు లక్షలే కాగలదేమో. ఆ విధంగానే కె.కె. రెడ్డిగారు కూడా పేపరు స్టేటుమెంటు యిచ్చారు, మొదటి పేజీలో వచ్చింది. అందుకని దీనిమీద హౌవుస్ కమిటీ వేసి అంతా సక్రమంగా ఎంక్వయిరీ జరిపించాలని కోరుతున్నాను.

(శ్రీ ఎన్. వెంకటరత్నం :—అధ్యక్షా, మొన్న జరిగినటువంటి డిస్కషను, మెంబర్సు చెప్పే వివరాలు చూస్తే యీ కోఆపరేటివ్ డిపార్టుమెంటులో ఎన్ని రకాల పద్ధతులు జరుగాలో అన్ని రకాల జరుగుతున్నట్లు తెలుస్తున్నది. 24 లక్షలు అనే విషయాన్ని ఖాదీ బోర్డు ప్రెసిడెంటు గారు ఒప్పుకున్నారు, పేపర్ లో స్టేటుమెంటు యిచ్చారు, అందుకని మొత్తం విచారించవలసిన అవసరం వుంది. ఇది ఆఫిషియల్స్వల్ల జరిగేట్లు కనబడడం లేదు, సత్యనారాయణగారు చెప్పారు. ఒక సొసైటీని విచారిస్తే రాష్ట్రం మొత్తం మీద మోడస్ ఆపరెండి ఏ విధంగా జరుగుతుందనేది తెలుస్తుంది, అయితే 24 లక్షలు అంటే కోఆపరేటివ్ మంత్రిగారికి ఆఫీసర్లకు పెద్ద ఎమౌంటుగా కనబడదు, ప్రతి సొసైటీ వ్యవహారం లక్షలలో ఉంటుంది, ఒక కమిటీని వేస్తే వర్కింగ్ ఆఫ్ ది సొసైటీస్, హౌ దే ఆర్ మిస్ఎప్రోప్రియేటింగ్ అనేది బయటకు వస్తుంది. యిది డీల్ చేస్తున్నటువంటి యిద్దరు మంత్రులు ఫేర్ మైండెడ్ పీపుల్. అందుకని దీని గురించి ఎంక్వయిరీ చేయడానికి హౌవుస్ కమిటీని వేయడానికి యాక్సెప్ట్ చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ కుడివూడి ప్రభాకరరావు :—అధ్యక్షా, కనీసం ఈ అత్యవసర పరిస్థితి డిక్లేరు చేసిన తరువాత యిటువంటి దుర్మార్గాలు బయట పడినప్పుడు అందులో వుండే వివరాలు అన్ని బయటకు తీయాలంటే కేవలం ఆఫీసర్సు మీద ఆధారపడకుండా, అసెంబ్లీ నుంచి అన్ని పక్షాలకు చెందినవారితో ఒక హౌవుస్ కమిటీని వేసినప్పుడే సక్రమంగా న్యాయము జరుగుతుంది. ప్రభుత్వం యిదేదో ప్రిస్టేజ్ యిస్యూగా తీసుకోకుండా న్యాయం జరగడానికి, ప్రజల యొక్క డబ్బు దుర్వినియోగం కాలేదని ప్రజలకు నిరూపణ చేయాలంటే మెంబర్సు ఫ్రం ఆల్ పార్టీస్ సెలక్ట్ చేసి యింపార్షియల్ కమిటీ వేసి వివరాలు అన్ని బయటకు తెచ్చేట్లు చేయాలని కోరుతున్నాను.

Sri C.V.K. RAO:—Mr, Speaker, Sir. When this question was raised I put some supplementaries and the answers that were given by the hon. Minister were not satisfactory, As such we have made the request that a discussion may be conducted. I thank you for that, at the outset. 1-50 p.m.

Now this is an issue of highest moral basis. I would have appreciated very much, if the hon. Minister who is in the know of the whole thing, had placed the paper on the Table of the House. The question was put by one of my colleagues and as the answers were not coming up, I thought some sort of defence mechanism was being utilised and on that I wanted a small probe. It would have been very useful if we were informed as to what was the origin of the society, who was managing the society, what was the amount that was involved in it, who are the ring leaders. Therefore. I would request the hon. Minister, if he is sincere, let a House Committee be appointed with all representatives and let it be probed. Not that we are prejudiced. It is the test of leadership. Such type of leaders exist in our country. There are people who get into the institutions dominate and abuse the public funds. They have no right to be here. Let a House Committee be appointed which goes in full detail into all these affairs.

(శ్రీ పి. బసిరెడ్డి:—అధ్యక్షా, ఈ ఫెడరేషను గురించి సభ్యులు చాలా ఎక్కువగా విమర్శించారు. కో-ఆపరేటివ్ డిపార్టుమెంటువారిని, ఖాదీ బోర్డు వారిని సమగ్రంగా విచారించాను. వారు మిస్ ఎప్రోప్రియేషను లేదు మిస్ యుటిల్లెజేషను జరిగిందని చెప్పారు. వారికి స్టాఫ్ సరిపోక ఇచ్చిన డబ్బును స్టాఫ్‌కు ఉపయోగించుకున్నారని చెప్పారు. జాగరీని తమిళనాడుకు తోలేందుకు ఈ లారీలను ఉపయోగించారని, అది స్టాప్ అయిన తరువాత బాడుగలకు ఇచ్చారని సభ్యులు చేసిన విమర్శకు ఆధారం లేకపోలేదని మనవిచేస్తున్నాను. ఖాదీ బోర్డువారు ఇంటర్నల్ ఆడిట్ జరిపారు. అందులో 10 అతుకులు చాలా లాసెస్ తేలినాయి. వారు ఒక కమిటీ వేశారు. అందులో ఖాదీ కమీషను నుంచి ఒకరిని, ఖాదీబోర్డు ఫైనాన్షియల్ అడ్వయిజరును, ఖాదీబోర్డు అకౌంటెంటును నియమించారు. వారు ఇంటర్నల్ ఆడిట్ కండక్టుచేసారు. అందులో ఇది తేలింది. The Financial Adviser of the Khadi Board and the Accountant of the Khadi Board conducted an internal audit. They made some recommendations. They were asked to dispose of the lorries immediately. They have disposed of the lorries. Of course, the van has not been disposed of because they have not been able to get a proper price. The statutory audit is going on and will be completed very soon. The Deputy Registrar of Cooperative Department is conducting the statutory audit. I think we will be getting the report in about a fortnight. I request the hon. members to wait till we get that audit report. So for as the figures are concerned, they have taken Rs. 30

lakhs as loan and Rs. 14 lakshs as grant. Out of that they have repaid Rs. 15 lakhs and nearly Rs 8 lakhs are due from the Primaries to the Federation.

(శ్రీ వి. శ్రీకృష్ణ:—ఒక విషయం చెప్పండి. ఇంత సీరియస్ కంప్లయింట్ ఉందని రిజిస్ట్రారుకు వ్రాస్తే ఆయన కలెక్టరును చేయమంటే—వారుజాయింటు రిజిస్ట్రారును పెట్టారు. ఆయన 13,500 రు.లు ఎవరో ఒక పూర్ ఫెలో మిస్ ఎప్రోప్రియేషను చేసారని అన్నారు. ఆపులు 10 లక్షలు పోయి ఉంటే వారు ఇంత అమౌంటు అని అన్నారు. మళ్లీ వారినే ఆడిట్ చేయమని అంటున్నారు. దానికి కారణమేమిటి? ఒకసారి వారు భోజనం చేసి ఆడిట్‌లో 13,500 రు.లు అని తేల్చారు. వారినే మళ్లీ ఆడిట్ చేయమనే కంటే, అ స్టాట్యూటరీ ఆడిట్ కంటే ఇంకా ఎవరినైనా బయటనుంచి వేసి ఆడిట్ చేయమంటే బాగుంటుంది.

(శ్రీ పి. బసిరెడ్డి.—అది చేస్తాము. బలవంతం చేసి ఆయన ఎక్కౌంటెంటు చేత, అక్కౌంటెంటు భార్యచేత వ్రాయించుకున్నారని చెప్పారు. వారు బలవంతం చేసామని చెప్పలేదు. ఒకవేళ బలవంతం చేసిఉన్నా చెప్పరనుకోండి. అయినా The sale deed was executed in 1972. Misappropriation was of the order of Rs. 13,900. The wife of the gentleman happens to own one acre of land worth Rs. 9,700. So the defaulter got a sale-deed executed by her relating to that land. That sale-deed was executed in 1972. In 1973, the Federation filed a suit for possession of the land. In 1974, the lady filed a suit allegging that the sale deed was taken under coersion. So they had kept quiet for two long years. If really sale deed had been taken under coersion, it is likely they would have waited. It is a matter pending in the court. We may not discuss now. As Mr. Srikrishna is suggesting, I will see that some other independent auditor is appointed. It is a case where some independsnt auditor has to be appointed. I agree. That, I will do.

(శ్రీ వి. శ్రీకృష్ణ;—ఇది చాలా సీరియస్ మాటర్. మనకు సప్లయి ఇచ్చేప్పుడు ఈ ఇన్‌ఫర్మేషను అంతా ఇవ్వకపోవడానికి కారణమేమిటి? ఈ ఇన్‌ఫర్మేషనును డిపార్టుమెంటు ఇవ్వకపోవడానికి కారణమేమిటి?

Sri P. Basi Reddi:—Internal audit does not show. Even the Committee of Officers including an Officer from the Khadi Commisison did not say that there has been any misappropriation. There have been losses and they have misutilised the amount, which they took from the Khadi Board. These are the findings of the Committee.

(శ్రీ వి. శ్రీకృష్ణ;—డిపార్టుమెంటువారు అతనిని పొగొట్టు చేయడానికి ప్రయత్నం చేసారు. అందుచేత ఇప్పుడు అందులో ఇంకొకరకంగా తేలితే దానికి హావుస్ కమిటీ చేస్తే బాగుంటుంది.

Sri P. Basi Reddi:—These are all accumulated things of the past I agree. It is a matter of common knowledge that how the affairs of

the Khadi Board have been going on. We are trying to our best and I haue warned this Board that unless they turn out good work,I will have to think of abolishing theBoard.Then they have shown improvement they have collected Rs. 22 lakhs during two yeurs. Previously the average clloection per year was Rs. 4 lakhs and and the average collection during the last two years is Rs. 11 lakhas. Still we are doing our best. It is a big ocean of lapses. As Mr. Srikrishna suggested, I will appoint an independent auditor. If afterwards, I find the need for appointmsnt of a House Committee, I may eoncede that also.

శ్రీ వి. శ్రీకృష్ణ :—ఆ సెక్రటరీని ట్రాన్స్‌ఫర్ చేస్తారా ?

Sri P. Basi Reddy .—He has been transferred. Unfortunately he holds two posts. He is the organiser of the Palmur Society and that place happens to be his headquarters. 2-00 p.

Sri V. Srikrishna .—He should be immediately sent away from that place by replacing another person.

Sri P. Basi Reddy .—I will consider that propnsal. But it relates to the Cooperative Department. I will consult the hon' Minister for Cooperation and see that the suggestion os the hon. member is implemented.

శ్రీ ఎం. నాగిరెడ్డి :—మినిస్టరుగారు చెప్పే సమాధానం మొత్తంలో యిది యీ 10 లక్షల రూపాయలు మిస్ అప్రొప్రియేషన్ కాదుమిస్ యుటిలైజ్ అనేది యిటీజ్ ఓన్లీ మిసప్రాప్రియేషన్. ఇది మాటలలో కేడా తప్ప మరేమీ లేదు. మేము మినిస్టరుగారికి యీ ఒక్క సొసైటీ పెద్ద మొత్తంలో యెందుకు ఉందని అంటే యీ ఖాదీ బోర్డు గురించి మినిస్టరుగారు మొన్న సామాధానం చెప్పినప్పే చెప్పారు. ఇదంతా పోయే డబ్బే యిచ్చేపని లేదని ఒక అభిప్రాయం ఉంది. ఇది అన్ని చోట్లు ఉంది. కాని మానర్లలో వజ్రాల వెంకటరెడ్డి అనే ఆయన ఒక ఓల్డ్ వన్ సొసైటీ పెట్టాడు. అందులో యీ ఖాదీ బోర్డు ఫండ్స్ యివ్వడంలో యీ సొసైటీకి ప్రాధాన్యత యివ్వడంతో పాటు, అసలు యీ ఖాదీ బోర్డు ఫండ్స్ మిస్‌యుటిలైజేషన్ యెట్లా జరిగిందో చూడడానికి ఒక హౌస్ కమిటీని వేయడానికి మినిస్టరుగారు అంగీకరించాలి. తర్వాత ఆ సెక్రటరీని వెంటనే రెండు పోస్టులు నుంచి రిమూవ్ చేయాలి.

(శ్రీ వి. బసిరెడ్డి :—ఆ సెక్రటరీని అక్కడ ఉండకుండా చూస్తాము. In the mis-utilisation, there may be mis-approporiatien also. I am not ruling out that possibility,

Mr. Speaker :—The House now stands adjourned till 8-30 a,m, tomorrow.

(The House then adjoured to meet against Half past Eight of the Clock on Tuesday, the 9th March 1976.)

APPENDICES

NOTE ON DEMAND NO. XXXIV-AGRICULTURE 1976-1977 BUDGET

Small Farmers/Marginal Farmers and Agriculturl Labourers Development Agencies, Drought Prone areas Programme and Warehousing

Schemes included in Fifth Five Year Plan

(*In Rupees*)

	Budget Estimate 1975-76	Revised Estimate 1975-76	Budget Estimate 1976-77
(1)	(2)	(3)	(4)
305. *Agriculture*			
(*h*) Schemes for Small and Marginal Farmers and Agricultural Labourers.	3,67,60,000	3,67,60,000	2,13,00,000
305. *Agriculture*			
(*i*) Drought Prone Areas Programme - Schemes included in the Fifth Plan.	4,69,00,000	4,69,00,000	4,81,00,000
505. Capital outlay on Agriculture			
(*d*) Storage and Ware housing			
(*ii*) Investments in State Warehousing Corporation	12,00,000	12,00,000	12,00,000

SMALL FARMERS DEVELOPMENT AGENCIES AND MARGINAL FARMERS AND AGRICULTURAL LABOURERS DEVELOPMENT AGENCIES

With a view to making determined effort to improve the flow of credit to the Small Farmers and also to evolve programmes for their ecomomic improvement the All India Rural Credit Review Committee has recommended the creation of special Agenceies for the purpose. Following its recommendation, the Government of India sponsored two schemes one for the Development of Small Farmers and the other for the development of Marginal Farmers and Agricultural Labourers. The schemes for the development of small and marginal farmers envisages the provision of credit to the samall farmers who are potentially viable and who with assistance can undertake investments in specific channels for undertaking intensive agricultural development programmes like sinking of wells, installation of oil engines and electric motors and pumpsets, raising high yielding varieties and also taking up subsidiary occupations like Dairying and Poultry etc., in a manner as would ensure their credit worthiness over a period. Each Small Farmers Development Agency has an outlay of Rs. 150 lakhs and each Marginal Farmers and Agricultural Labourers Development Agency, Rs. 100 lakhs over the project period as grants-in-aid . The Government of India provide the grants in full. The State Government would provide necessary infrastructure facilities and extension of staff on I.A.A.P. pattern in the project areas. The scheme provides for conversion of a portion of the credit to small and marginal farmers into subsidy.

During the IV plan period, three small farmers development agencies one each in the districts of Srikakulam, Cuddapah and Nalgonda and two Marginal Farmers and Agricultural Labourers Development Agencies one in visakhapatnam District and another in Nalgonda District were constituted. So far in these districts an amount of Rs. 392.53 lakhs was expended towards payment of subsidies to small and marginal farmers and agricultural labourers, risk cover fund to cooperatives etc. as against Rs. 396.96 lakhs released . The present period of working of these agencies is upto 31.3.1976. Thereafter the Small Farmers Development Agency in Cuddapah District will be wound up as there is Drought Prone Area programme under implementation in that District . The agencies in the other disticts will continue for another 3 years each with an outlay of Rs. 100 lakhs. During the V Plan period, 12 more projects were allotted to this State. These are composite schemes both for Small Farmers and Marginal Farmers and Agricultural Labourers. Each agency will be provided Rs. 150 lakhs over the project period by the Government of India. Of these six were registered during 1974-75 in the Districts of East Godavari, Nellore, adilabad, Hyderabad, Medak and Khammam. The project reports

in respect of these agencies were approved by the Government of India. Work by these agencies has started and an amount of Rs. 77.30 lakhs was released to them as grants-in-aid during 1975-76. In the current year four more agencies were ordered to be registered in the Districts of Prakasam, Nizamabad, Karimnagar and Warangal. The Small Farmers Development Agency in Prakasam district has been registered. The others will be registered soon. The project reports for these agencies were sent to the Government of India and are awaiting their approval. Two more agencies will be taken up next year in the districts of Krishna and Guntur.

Drought Prone Areas Programme

